నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

1

శుక్రవారం | సెప్టెంబర్ 08, 2023 | www.navatelangana.com

రహదారి నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించండి

వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

రహదారి నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలుపాటించి త్వరితంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. గురువారం గ్రేటర్ వరంగల్‌పరిధిలోని 28వ డివిజన్‌లో బల్దియా సాధారణ నిధుల నుండి రూ.97లక్షల వ్యయంతో పోతననగర్ నుండి సంతోషిమాత కాలనీ వరకు నిర్మిస్తున్న నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను మేయర్ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని ఏఈ సతీష్, వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణలను ఆదేశించారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి : కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

అభివృద్ధిపనులను త్వరితగతిన పూర్తి చేయాలని జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు.గురువారం గ్రేటర్ వరంగల్ నగరం పోతననగర్‌లో కొనసాగుతున్న లాండ్రోమార్ట్, సెకండరీ ట్రాన్స్‌ఫార్మేషన్, బాలసముద్రంలోని సెకండరీ ట్రాన్స్‌ఫార్మేషన్లు, ప్రగతి నగర్‌లో జరుగుతున్న ఎస్టీపీ పనులపురోగతిని పరిశీలించి, ఆయా పనుల యంత్రాల బిగింపు, సివిల్ వర్క్ పూర్తయిందని, మొక్కలతో పరిసరాలు అలంకరించడంతో పాటు ఫీనిషింగ్ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రాంపూర్, గ్రాండ్ ఎంట్రెన్స్ ప్రాంతం నుండి మడికొండ, కాజీపేట్, సుబేదారి, పబ్లిక్ గార్డెన్స్, ప్రాంతాల్లో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పారి శుధ్యాన్ని, సెంట్రల్ మీడియన్‌లలో ప్లాంటేషన్‌లను పరిశీలించారు. కమిషనర్ వెంట సీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర,హెచ్ఓ రమేష్, ఈఈలు,రాజయ్య, డీఈరవికుమార్ పాల్గొన్నారు.

అమాత్యుని కృషి అర్థరహితం... రైతన్నలు ఆగమాగం

అర్హులకు పరిహారం అందలేదని ఆందోళన

అధికారుల పనితీరుతో రైతులకు అన్యాయం

నష్టపరిహారం చెల్లించాలని

అన్నదాతల ధర్నాలు, రాస్తారోకో



నవతెలంగాణ-ఖానాపురం

వ్యవసాయ శాఖ అధికారుల పనితీరుకు పంట నష్టపోయిన రైతులను రోడ్డుఎక్కి ధర్నాలు చేసే పరిస్థితి మండలంలో నెలకొన్నది. గత సంవత్సరం కురిసిన అకాల వర్షాలకు సుమారు 4332 మంది రైతుల 6453 ఎకరాలలో పంటనష్టం వాటిల్లింది. నియోజకవర్గం మొత్తంలో ఖానాపురం మండలంలో వర్ష ప్రభావానికి అధికమొత్తంలో పంట నష్టం వాటిల్లడంతో చలించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వర్షంలో మండలంలో పర్యటించి నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడి ప్రభుత్వం ఆదుకుంటుందని హామీఇచ్చారు.ఒక రైతుబిడ్డగా రైతుల కష్టాన్ని అర్థం చేసుకొని నష్టపోయిన పంటలకు పరిహారాన్ని రైతులకు చెల్లించాలని కృషితో విషయాన్ని సీఎం కేసీఆర్ కు విన్నవించారు. చలించిన సీఎం దుగ్గొండి మండలం అడవి రంగాపురం గ్రామాన్ని సందర్శించి పంటనష్ట తీవ్రతను పరిగణలోకి తీసుకొని ఎకరాకు రూ.10వేల నష్టపరిహారాన్ని ప్రకటించారు. ఎమ్మెల్యే చొరవతో అధికారులు క్షేత్రస్థాయిలో పంటనష్టాన్ని అంచనావేసి ప్రభుత్వానికి అందించారు. అనతికాలంలోనే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలాఎమ్మెల్యే ప్రత్యేక కృషితో ఖానాపురం మండలానికి సుమారు రూ.7కోట్ల పంట నష్టపరిహారాన్ని అందించారు. కానీ వ్యవసాయ అధికారుల నిర్లక్ష్య వైఖరికి రైతులు రోడ్డున పడ్డారు. అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరించి నష్టపోయిన పంటలవివరాలు సేకరించడంలో లక్షలు వెచ్చించి పంటపెట్టుబడి పెట్టి నష్టపోయిన రైతులకు పరిహారం అందకపోవడంతో అమాత్యుని కృషి అర్థరహితంగా మిగిలిపోయింది. అనర్హులకు పంటనష్టం అధికమొత్తంలో అంది, అర్హులకు పంట నష్ట పరిహారం అందరకపోవడంతో రైతులు ఆందోళనలకు దిగారు. గురువారం రైతులు పంట నష్టపరిహారం అందించాలని బుధరావుపేట నేషనల్ హైవే 365బైఠాయించారు. గ్రామాలలో చెక్కులు పంపిణీ కార్యక్రమాలలో రైతులు ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వ స్పందించి క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి అర్హులకు పంట నష్టపరిహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారుల పనితీరు మార్చుకొని అర్హులకు వంట నష్టం అందేలా చూడాలని ఆందోళనలో రైతులు పేర్కొన్నారు.

ఆందోళన చెందొద్దు : కుంచారపు వెంకటరెడ్డి



రైతుల నష్టపరిహార విషయంలో కొంతమేరకు తప్పు జరిగి ఉండవచ్చు. కానీ నష్ట పరిహారం అందని రైతుల ను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. రైతులు ఆందోళన చెందొద్దు. ప్రతిపక్ష పార్టీల మాటలు విని రైతులు నిగ్రహాన్ని కోల్పోవద్దు. రైతులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది.

నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి : సీపీఎం

సంపన్నులకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం

సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగయ్య



నవతెలంగాణ-నర్సంపేట

నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలను కొట్టి సంపన్నులకు దోచిపెడుతుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుతూ పేద,మధ్య తరగతి ప్రజలపై తీరని భారాలను మోపుతుందన్నారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్, గుత్తాధిపతులకు ధారదత్తం చేస్తుందని విమర్శించారు. దేశ సంపదను ఆదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి కోటీశ్వరులకు చేరే విధంగా విధానాలను అవలంభిస్తుందని దుయ్యబట్టారు. సేవారంగాలైనా విద్య, వైద్యం, విద్యుత్ వంటి రంగాలను ఒక్కొక్కటిగా ప్రైవేటు పరం చేస్తూ పేదలకు విద్యా, వైద్యాన్ని దూరం చేస్తుందన్నారు. జీఎస్‌టీ పేరిట ప్రభుత్వ ఖజానా నింపుకుంటూ ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. వెంటనే ప్రధాని మోడీ ఈ విధానాలకు స్వస్తి పలుకాలని, ధరలను తగ్గించి 14 రకాలైనా నిత్యవసర వస్తువులను ప్రజా పంపిణీ ద్వారా అందజేయాలన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కార్మికులకు కనీస వేతనాలను పెంచాలన్నారు. రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. దేశంలో మతోన్మాదుల చర్యల వీడి హిందు, ముస్లిం, క్రైస్తవులు, దళితులు, గిరిజనుల నడుమ చిచ్చుపెట్టే రాజకీయాలను మానుకోవాలని హితువు పలికారు. ప్రజాస్వామాన్ని మంటగలుపుతూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ రాబోయే రోజుల్లో మనువాదాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. దీన్ని వ్యతిరేకించిన ప్రజాతంత్రవాదులు, మేధావులపై అక్రమంగా దేశ ద్రోహం కేసులను నమోదు చేసి జైళ్లకు పంపించేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. ప్రజలు బీజేపీ విధానాలను పోరాటాలతో ఎండగట్టాలన్నారు. ఇందుకోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టనున్న భవిష్యత్ పోరాటాలలో పాలుపంచుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, నాయకులు బీ.మలహాల్‌రావు, గడ్డమీద బాలకృష్ణ, కత్తి కట్టయ్య, కటుకూరి శ్రీనివాస రెడ్డి, బుర్రి ఆంజనేయులు, కమతం వెంకటేశ్వర్లు, సూరయ్య, చంద్రమౌళి, బషికే మొగిలి, ఎండీ.ఫరిధా, వజ్జంతి విజయ, జగన్నాధం, కార్తీక్, కలకోటి అనిల్, బిట్ర స్వప్న, తాళ్లపెల్లి ప్రవళిక, ఉదయగిరి నాగమణి, బీ.లక్ష్మీ, గణిపాక ఇంద్ర, విలియం కేరి, మొలుగూరి రాజు, ఐటిపాముల వెంకన్న, ఎడ్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్యాలయాలపై దాడులు సహించేదిలేదు

నష్టపరిహారంపై కాంగ్రెస్‌కు నైతికత లేదు

రాజకీయాలకు అతీతంగా పరిహారం ..అవకవకలపై విచారణ

10 రోజుల్లో మరో 2900ల మందికి పరిహారం

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

పంట నష్టపరిహారంపై వ్యవసాయ కార్యాలయాలపై కాంగ్రెస్ చేస్తున్న దాడులను సహించేది లేదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వడగండ్ల వర్షాలకు రైతులు నష్టపోతే కాంగ్రెస్ నాయకులు కనీసం పర్యటించింది లేదని, రైతుల పక్షాన మాట్లాడింది లేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏప్రియల్ 9న వడగండ్ల వానలతో అపారంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీఎం కేసీఆర్ పర్యటించారని తెలిపారు. నాడు రైతులకు ధైర్యం చెప్పి రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం ప్రకటించారని గుర్తు చేశారు.ఇచ్చిన మాటను ప్రకారం నర్సంపేట నియోజకవర్గంలోని 38, 840 మంది రైతులకు రూ.42 కోట్ల నష్ట పరిహారాన్ని చెక్కుల ద్వారా అందజేస్తుండగా కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక కొంత మందితో వ్యవసాయ అధికారుల కార్యాలయాలపై దాడులకు పాల్పడడం సిగ్గుమాలిన తనమన్నారు. రాజకీయాలకు అతీతంగా నష్టపోయిన రైతులందరికి పరిహారం అందజేయాలనే తమ లక్ష్యమన్నారు. 2014లో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆదుకోలేదో చెప్పాలన్నారు. కాంగ్రెస్ నాయకులు ఆత్మపరిశీల చేసుకోవాలని హితువుపలికారు.తాను రెండు దఫాలుగా నష్టపరిహారాన్ని తీసుకొచ్చి రైతుకుల అండగా నిలిచానన్నారు. చరిత్రలో ఎప్పుడు లేనంతా నష్టపరిహారం అందజేసే ప్రక్రియ కొనసాగుతుండగా పలు సాంకేతిక కారణాల వల్ల కొద్ది మంది రైతులు జాబితాలో లేకపోవడాన్ని తాము కూడా గుర్తించామన్నారు. దాదాపు 2900ల మంది రైతులు ఉన్నట్లు అధికారులు గుర్తించారని రెండో విడుతలో రూ.3 కోట్ల నష్టపరిహారం మంజూరైందని దాని తాలూకు కలెక్టర్ ఖాతాలో జమకావాల్సి ఉందని తెలిపారు. పది రోజుల్లో మిగిలిన రైతులందరికి కూడా నష్టపరిహారం అందజేస్తామన్నారు. ఇదే కాకుండా మిగిలిపోయిన రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు ఇందుకు రెండింతల సబ్సిడీ అందజేయాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారని చెప్పారు.కొందరికి పంట నష్టపోకున్నా పరిహారం వచ్చిందని ఫిర్యాదులు వస్తున్నాయని జాబితాలో మూడు ఎకరాలకు పైగా ఉన్న వారి పేర్లను పునపరిశీలన చేయాలని అధికారులను సూచించామని ఎక్కడైనా అనర్హులు ఉన్నట్లయితే వారి పేరిటి విడుదలైన పరిహార సొమ్మును తిరిగి కలెక్టర్ ఖాతాలో జమ చేసి ఆ తర్వాత నష్టపోయిన రైతులను గుర్తించి అందజేస్తామన్నారు. వ్యవసాయాధికారులపై కాంగ్రెస్ నాయకులు దుర్భాషలు ఆడుతూ బెదిరింపులకు పాల్పడుతుండడం మానుకోవాలన్నారు. నష్ట పరిహారంపై రైతుల నుంచి అనూహ్య స్పందిస్తూ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.కష్టాల్లో ఉన్న రైతుల మొఖాలు చూడని కాంగ్రెస్ డ్రామాలను గమనిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు బత్తిని శ్రీనివాస్, తేజవత్ సమ్మయ్య నాయక్, కృష్ణ చైతన్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు : ఆరూరి



నవతెలంగాణ-పర్వతగిరి

ఉచిత చేప పిల్లల పంపిణీ తో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మండలంలోని అన్నారంషరీఫ్ చెరువులో ఎమ్మెల్యే రమేష్ ప్రత్యేక పూజలు చేసి రూ.35వేల విలువగల 45వేల ఉచిత చేపపిల్లలను గురువారం వదిలారు. అనంతరం ముదిరాజ్ కమ్యూనిటీహాల్ భవన నిర్మాణానికి సంబంధించిన రూ.10లక్షల ప్రొసీడింగ్ కాపీని గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వహయాంలో మత్స్య కార్మికుల కష్టాలు తీరాయని వారు ఆర్థికంగా ఎదిగాలని, డబ్బులు పెట్టి చేపపిల్లలను పెంచే స్తోమత లేని వారికి వంద శాతం సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార్మికుల కోసం సొసైటీ ఏర్పాటు చేసి హక్కులు కల్పించిన ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు. చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల జెడ్పీటీసీ సింగులాల్, సర్పంచ్ యశోద, పిఏసిఎస్ చైర్మన్‌లు మనోజ్‌కుమార్, దేవేందర్,మాజీ జెడ్పీటీసీ పంతులునాయక్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, సొసైటీ చైర్మన్‌లు మనోజ్ కుమార్, దేవేందర్, ఏఎంసి మాజీ డైరెక్టర్లు ఏకాంతం, రతన్‌రావు, రైతు బంధు మండల కో-ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, తహసీల్దార్ వెంకటస్వామి, మండల కో ఆప్షన్ సభ్యుడు షబ్బీర్,ఉప సర్పంచ్ మధు,మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు ఆసరాగా కళ్యాణ లక్ష్మి

పేద ప్రజలకు ఆసరాగా కల్యాణలక్ష్మి అండగా నిలుస్తుందని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. పర్వతగిరి మండలం లోని పలు గ్రామాలకు చెందిన 39 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ.39,04,524ల చెక్కులను గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎమ్మెల్యే రమేష్ లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఆరుగురికి మంజూరైన రూ.1.80 లక్షల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే రమేష్ అందజేశారు.


నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఛాంబర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వజ్రోత్సవాల సందర్భంగా గురువారం కాశిబుగ్గ సొసైటీ కాలనీలోని మదర్‌తెరిసా అనాథా శ్రమం, లూయిస్ ఆదర్శ అందుల పాఠశాలలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చాంబార్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అనాథలను ఆదుకోవడంలో చాంబర్‌ఆఫ్‌కామర్స్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్‌కామర్స్ ప్రతినిధులు మాధురి వేద ప్రకాష్, సాగర్ల శ్రీనివాస్, పల్లెసంపత్,కైలాస హరినాథ్, శ్రీనివాస్, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

జయరాజ్‌కు కాళోజీ పురస్కారంపై హర్షం



నవతెలంగాణ-నర్సంపేట

ప్రముఖ గాయకుడు, పాటల రచయిత, కవి జయరాజ్‌కు కాళోజి పురస్కారానికి ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల కవి, గ్రంథాలయ ఉద్యమ కార్యకర్త కాసుల రవికుమార్ హర్షం వెలుబుచ్చారు. పేదగా పుట్టిన జయరాజ్ వివక్షలేని సమాజం కోసం తపనపడుతూ అనేక పాటలను రాసి,పాడి ప్రజలను చైతన్యపర్చారన్నారు. జయరాజ్ ప్రకృతి కవిగా పేరొందాడని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో గొప్ప సాహిత్యాన్ని సృజించారన్నారు. ఎన్నోకష్టాలను అధిగమించి నిత్యం సాంస్కృతిక, సాహిత్య పరంగా జయరాజ్ ప్రదర్శించిన పాత్ర మరిచిపోలేనిదన్నారు. జయరాజ్‌కు కళోజి అవార్డుకు నిజమైన అర్హుడన్నారు. జయరాజ్‌లీడ్ గ్రంథాలయాన్ని సందర్శించి ప్రోత్సహించారని గుర్తు చేశారు. రేపటి తరం జయరాజ్ అడుగు జాడల్లో పయనిస్తూ ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు.

ప్రశ్నించిన నేతల అరెస్టు అమానుషం



నవతెలంగాణ-నర్సంపేట

కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ అవినీతి అక్రమాలపై ప్రశ్నించిన విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం అమానుషమని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. గురువారం పట్టణంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం ఎదుట అరెస్టులపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కేయులో పీహెచ్‌డీ కేటగిరి టూ లో అడ్మిషన్‌లో అవకతవకలు చోటుచేసుకోగా విద్యార్థిసంఘాల నాయకులు శాంతియుతంగా వీసీ కార్యాలయం ఎదుట విజ్ఞప్తి చేస్తుండగా పోలీసులను పిలిపించి భౌతిక దాడులకు పాల్పడి అరెస్టులు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కేయు పరిపాలన అధికారులది ముమ్మాటికీ మూర్ఖపు చర్య అని విమర్శించారు. పీహెచ్‌డీ అడ్మిషన్‌లపై సమగ్ర విచారణ చేపట్టాలని కేటగిరి టూలో అడ్మిషన్‌లను తీసుకోవాలన్నారు. వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయాలని, పీహెచ్‌డీ ఫలితాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విజయ్, మురళి, ప్రసాద్, రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు అడ్డాగా మహిళ సమాఖ్య భవనం



ఇస్తానన్నది 2.17 ఎకరాలు ఇచ్చింది 20 గుంటలు

మందుబాబులతో మహిళలకు భయం భయం

ఒంటరిగా ఒక మహిళ వెళ్లలేని పరిస్థితి

రూ.35 లక్షలతో తూతూ మంత్రంగా భవన నిర్మాణం

నవతెలంగాణ-గీసుగొండ

ఎన్నో జాతీయ అవార్డులు సొంతం చేసుకుని మిగితా మండలాలకు ఆదర్శంగా నిలిచిన మండలంలోని 945 మండల సమాఖ్యసంఘాలు, సమాఖ్య సంఘాల కోసం ఏర్పాటు చేసిన సమాఖ్య భవనం నర్సంపేట వరంగల్ ప్రధాన రహదారికి అతిసమీపంలో కోనాయమకుల వద్ద నిర్మించడం జరిగింది. రహదారికి భవనం దాదాపు 200 మీటర్ల దూరంలో సమాఖ్య భవనం వుంది, కానీ అక్కడి స్థానిక ప్రజా ప్రతినిధులు దాని అభివృద్ధి గురించి పట్టించుకున్న దాఖలాలే లేవు అని చెప్పుకునే విధంగా అక్కడ పరిస్థితులు చెప్పుకొస్తున్నాయి.

సమాఖ్య భవనంలోకి మహిళ ఒంటరిగా వెళ్లలేని పరిస్థితి...

ప్రధాన రహదారి నుండి ఒంటరిగా ఒక మహిళా తమ సమాఖ్య భవనంలోకి పోలేని పరిస్థితి ఒకపక్క కెనాల్, చుట్టూ భయంకరంగా ముళ్ళచెట్లు దానికి తోడు ఈ ప్రాంతం నిర్మానుష్యంగా వుండటంతో మందు బాబులకు,దీంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయింది,మిట్ట మధ్యాహ్నం మే మందుబాబులు విచ్చలవిడిగా మద్యం సేవించి బాటిల్ సైతం దారిలో పగల గొట్టి పోతున్న వైనం, ఇంకా కొంత మంది ప్రబుద్ధులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు సమాచారం.

2.17 ఎకరాలు ఎక్కడ ..?

2009 లో అప్పటి తహశీల్దార్ ప్రగతి మహిళ సమైక్య భవనానికి సర్వే నెంబర్ 740 లోని 2ఎకరాల 17 గుంటలు భూమిని కేటాయించారు.దాదాపు ఇప్పటికీ 13 సంవత్సరాలు పూర్తి కావస్తున్న కేటాయించక పోవడం మహిళలను కించపరిచే విధంగానే వుందని పలువురు వ్యక్తం చేస్తున్నారు,ప్రస్తుతం ప్రగతి సమాఖ్య భవన నిర్మాణానికి ఇచ్చింది సర్వే నెంబర్ 741 లోని 20 గుంటలు మాత్రమే మిగితా 2 ఎకరాలు భూమి ఇప్పటివరకు సమాఖ్యకు చేరువ కానేలేదు.

ఆడపడుచులకు ధైర్యాన్ని కల్పించాలి ....

భయంకరంగా వున్న ముళ్ళ పొదలను తొలగించి, చుట్టూ ప్రహరీ నిర్మించి ,ఒక వాచ్ మెన్ ఏర్పాటు చేసి ,నర్సంపేట రహదారి నుండి సమాఖ్య భవనం వరకు సీసి రోడ్ వేసి ఆడపడచులకు ధైర్యాన్ని కల్పిస్తూ వారి యొక్క మనోధైర్యాన్ని పెంచే బాధ్యత ప్రభుత్వం పైనే ఉంది. పోలీస్ లు చొరవ తీసుకుని మధ్యాహ్నం, సాయంత్రం పెట్రోలింగ్ ఏర్పాటు చేసి సమాఖ్య లోకి వచ్చి పోయే మహిళలకు ధైర్యాన్ని కల్పించే బాధ్యత పోలీస్ వ్యవస్థ పైన వుందని అన్నారు.

శిలాఫలకాల ధ్వంసం ....

శిలాఫలకం ధ్వంసం చేసి ఇప్పటికీ దాదాపు 10 సంవత్సరాలు కావస్తున్నా పాపం ఇంకా పుననిర్మాణానికి ఇంకా నోచుకోలేదు....గతంలో భవన శంకుస్థాపన వేసిన శిలాఫలకాలు లో ప్రోటోకాల్ పాటించలేదని అప్పటి స్థానిక ప్రజాప్రతినిధులు శిలాఫలకాన్ని ధ్వంసం చేశారు,ధ్వంసం చేసిన నాయకులు ఇప్పుడు బీ.అర్.ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు, కానీ ఇప్పటివరకు ఇప్పటివరకు శిలాఫలకానికి మోక్షం రాలేదు మరి మోక్షం ఎప్పుడో.

నష్టపరిహారంలో అవకతవకలపై కాంగ్రెస్ ధర్నా



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంట నష్ట పరిహారం అవకతవకలపై ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కీ అశోక్ మాట్లాడుతూ కనీసం గుంట భూమి కూడా లేని వారికి వేళల్లో నష్టపరిహారం అందించి వ్యవసాయం చేస్తూ పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించకుండా తమపార్టీకి అనుకూలంగా ఉన్నవారికే నష్టపరిహారం పేర్లు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు. అధికార పార్టీ శాసనసభ్యుడి ప్రొద్బలంతో అధికార పార్టీ నాయకులు అధికారులను తమకున్న అధికార బలంతో అధికారులను ఒత్తిడికి గురిచేసి తమ పార్టీకి అనుకూలంగా జాబితావిడుదల చేయడం అధికార దుర్వినియోగానికి నిదర్శనమన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికార పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకి సమగ్ర విచారణ చేసి రాజకీయ పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా అర్హులందరికీ పంట నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి దూదిమెట్లమల్లి యాదవ్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నకేశవులు, సుబ్బారెడ్డి, తిరుమల్, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

దేశాన్ని ఐక్యం చేసిన భారత్ జోడోయాత్ర

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే : కేఆర్ నాగరాజు



నవతెలంగాణ-వర్ధన్నపేట

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర భారతదేశ ప్రజల మనసులో చెరగని ముద్ర వేసిందని దేశాన్ని మరింత ఐక్యం చేసిందని మాజీ ఐఏఎస్ అధికారి కాంగ్రెస్ నాయకులు కేఆర్ నాగరాజ్ అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర చేపట్టి నేటికీ సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఏఐసిసి మరియు పిసిసి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ సంకల్ప యాత్రలో భాగంగా గురువారం జిల్లా కాంగ్రెస్ నాయకులు కేఆర్ నాగర్జాజు ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని పిరంగడ్డ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు డీజే పాటలతో, డప్పు వాయిద్యాలతో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ఇచ్చి ప్రజలను ఆదుకున్నా పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంఎల్ఏ అనుచరులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందుతున్నాయి. దళితబంధు, గృహలక్ష్మి పథకాలు నిజమైన లబ్దిదారులకు కాకుండా బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఎలకు. మంత్రులకు తొత్తులుగా వారి చెప్పు చేతల్లో ఉండే వారికీ మాత్రమే అందుతున్నాయనీ విమర్శించారు. ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటీ వర్గాలకు కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. నిరుపేదలకు డబల్ బెడ్‌రూమ్ కలగానే మిగిలింది. నియోజక వర్గంలో ఇప్పటి వరకు ఏ ఒక్కరికి డబల్‌బెడ్‌రూమ్ ఇవ్వలేదనీ మండిపడ్డా రు. అభివద్ధిపై నిలదీస్తే మా పార్టీ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారాన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని మంత్రులు ఎంఎల్‌లు ప్రతిపక్షనాయకుల గొంతులను నొక్కుతున్నారు. దేశంలో, రాష్ట్రంలో అభివద్ధి జరగాలన్నా ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదబడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు దేవేందర్‌రావు, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి,రమేష్,రాకేష్‌రెడ్డి, బాలక్రిష్ణ కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ

శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని గురువారం హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. షెడ్యూల్‌తెగల, సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థుల నడుమ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ పిల్లలు దాస్యం కృషిక-కృష్ణవ్‌భాస్కర్‌లు కన్నయ్య-గోపికల వేషధారణలతోఉట్టికొట్టి చూపరులకు కనువిందు చేశారు. చీఫ్‌విప్ దంపతులు వినయ్‌భాస్కర్-రేవతిల సమక్షంలో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చీఫ్‌విప్ దాస్యం మాట్లాడుతూ కృష్ణుని జన్మదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతురుణ విముక్తికమిషన్ చైర్మన్ నాగూర్లవెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, క్యాంప్‌కార్యాలయ సిబ్బంది, చిన్నారి కృష్ణయ్యలు,గోపికలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శుక్రవారం | సెప్టెంబర్ 08, 2023 | www.navatelangana.com

సదరం సర్టిఫికేట్ ఆధారంగానే బదిలీలు చేపట్టాలి



నవతెలంగాణ-సుబేదారి

సదరం సర్టిఫికేట్ ఆధారంగానే బదిలీలు చేపట్టాలని దివ్యాంగ ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం హనుమకొండ విద్యా శాఖ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. దివ్యాంగ ఉపాధ్యాయులకు సంబంధించి బదిలీల్లో సదరం సర్టిఫికెట్ ఉన్న వారికే ప్రిఫరెన్షియల్ కేటగిరీ వర్తింప చేయాలని, కాలంచెల్లిన మెడికల్ బోర్డ్ సర్టిఫికెట్లను(మ్యానువల్) సబ్మిట్ చేసిన ఉపాధ్యాయులకు ప్రిఫరెన్షియల్ కేటగిరి వర్తింప చేయవద్దని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చకురు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలి







సీపీఎం నిరసన ర్యాలీలో బొట్ల చక్రపాణి పిలుపు

నవతెలంగాణ-హనుమకొండ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి పేదలపై భారం వేస్తూ సంపన్నులకు అనేకరాయితీలు కల్పిస్తూ ధరల నియంత్రణలో విఫలమైన కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రకమిటీ పిలుపులో భాగంగా గురువారం హనుమకొండ లోని అంబేద్కర్ విగ్రహం నుండి కాళోజీ జంక్షన్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ నిత్యవసర సరుకులైన బియ్యం,పప్పులు, కూరగాయలు,నూనెల ధరలు హద్దు అదుపు లేకుండా పెరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తూ ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. పేద ప్రజలు ఉపయోగించే నిత్యవసర సరుకుల ధరల 2014తో పోలిస్తే నేడు 200 శాతం పైగా ధరలు పెరిగాయని దీనికి కారణం ఈ వస్తువుల పైన 5 నుండి 18 శాతం పన్నులు వేశారని అదే సంపన్నులు ఉపయోగించే వస్తువులపై పన్నును 35 నుండి 22 శాతానికి తగ్గించారని ఆయన తెలిపారు. 2014 లో ప్రపంచ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధర 109 డాలర్లు ఉండగా ఇప్పుడు 86 డాలర్లుకు తగ్గిందని అయినా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ 400 నుండి 1200కు పెంచి 200 తగ్గించి గొప్పగా తగ్గించామని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగాఉందన్నారు. ఇప్పటికైనా పెట్రోల్ ,డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపాధి లేక ఆదాయం తగ్గిందని ఆయన అన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గొప్పగా చెప్పిన మోడీ ఉద్యోగాలు ఇవ్వకపోగా లాభాల్లోఉన్న ప్రభుత్వరంగసంస్థలు అమ్మడంతో 1.50 కోట్లమంది ఉద్యోగాలు ఊడిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయడం లేదు. ప్రభుత్వ సంస్థలను ఆదానీ, అంబానీలాంటి పరిశ్రమఅధిపతులకు కారుచౌకగా కట్టబెట్టి అనేక రాయితీలు ఉన్నవారికి కల్పిస్తూ పేదప్రజల గురించి మరిచిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామాల్లోని నిరుపేదలకు ఉపయోగపడే ఉపాధిహామీ పథకానికి నిధులు తగ్గిస్తూ పేదలపొట్ట కొడుతున్నారని ఆయన మండిపడ్డారు. దళిత, గిరిజన, మైనార్టీలకు కేటాయించిన ఉప ప్రణాళిక నిధులను, సబ్సిడీలను కూడా 50 శాతం తగ్గించారని అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్రం ఇచ్చిన హామీలు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ, రాష్ట్రంలో 3 ఎయిర్‌పోర్టులు, చేనేతపై జీఎస్టీ తొలగింపు వంటి హామీలు ఊసే లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత గిరిజన 3 ఎకరాల భూమి, కాంట్రాక్ట్ కార్మికుల పర్మినెంట్ ,నిరుద్యోగ భృతి ఇలాంటివి ఊసే ఎత్తడం లేదని, కార్మికులు చేస్తున్న సమ్మెలపట్ల అసహనాన్ని ప్రదర్శిస్తున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి ,పేదలపై వేసిన భారాలు తగ్గించి, కార్పొరేట్ సంస్థలపై ఆదాయ పన్నులు 50శాతానికి పెంచాలని, ఉపాధి హామీ పథకానికి మూడు రెట్లు కేటాయింపులు పెంచాలని, ప్రభుత్వ విద్య ,వైద్య సౌకర్యాలను పటిష్ట పరచాలని, పేదలందరికీ పక్కా ఇల్లు గుడిసెవాసులకు పట్టాలు ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరంకుశ పాలకులను ప్రజలు గద్దెదించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి, జి.ప్రభాకర్‌రెడ్డి, టీ.ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు వంకుడోత్ వీరన్న, మంద సంపత్, ఎల్.దీప, నాయకులు కిషోర్, కుమారస్వామి, కొమురెల్లి జయశ్రీ, రవీందర్, రాజేందర్, రాజు, లింగమూర్తితో పాటు 500 మంది పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వం కార్పొరేట్ పక్షమే

ఐనవోలు : కేంద్ర ప్రభుత్వం మోడీ పాలనలో వస్తువుల ధరలు పెంచింది. మోడీ పాలనలో పెరిగిన ధరల వల్ల ప్రజలు కన్నీరు పెడుతుంటే మోడీకి కనబడడం లేదా? పేదలను మరిచి పెట్టుబడుదారుల ఉపయోగపడే విధంగా మోడీ ప్రభుత్వం పాలన చేస్తుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే.లింగయ్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈనెల1 నుండి 7 వరకు కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఎం పార్టీ అఖిల భారత పిలుపు మేరకు గురువారం ఐనవోలు మండల కేంద్రంలోనీ తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఉదయం వెంకటాపురం గ్రామం లో బస్టాండ్ నుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించారు. మోడీ పాలనలో పేదలకు కన్నీళ్లు పెట్టుబడుదారులకు వరాలు. మోడీ డౌన్ డౌన్ ప్రభుత్వ రంగాలను రక్షించాలి, మతోన్మాదం నశించాలి, రాజ్యాంగాన్ని రక్షించాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి లింగయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో రెండోసారి అధికారులకు వచ్చిన తర్వాత పేద మధ్యతరగతి ప్రజలపై అనేక భారాలు వేస్తూ మరోవైపు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ మరోవైపు పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్నది. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ ఇద్దరు కలిసి ప్రజలను మోసం చేస్తున్నారని లింగయ్య అన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే బిజెపి టీఆర్ఎస్ అమలు చేయాలని లేకుంటే రాబోయే ఎన్నికలలో ఈ రెండు ప్రభుత్వాలను ప్రజలు బొందపెట్టడం ఖాయమని లింగయ్య హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల నాయ కులు గుండెకారి మహేందర్, కుంకాల సత్యనారాయణ రెడ్డి, మేకిరి మోహన్ రా వు, గోపాల్, శంకర్ రెడ్డి, జక్కుల నర్సయ్య, యాకయ్య, మాజీ సర్పంచి మాణిక్యం, ఆనందం, కుమారస్వామి, సృజన, పోచమ్మ, సృజన,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలం

హసన్‌పర్తి : ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు అరికట్టాలని కోరుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిత్యావసర ధరలు రోజురోజుకు అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్నాయని మండిపడ్డారు. బియ్యం, పప్పుల ధరలు కొండెక్కాయని, కూరగాయలు, నూనెల ధరలు ఆకాశాన్ని అంటాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు 2014తో పోల్చుకుంటే నేడు అన్ని రకాల సరుకుల ధరలు పెరిగాయన్నారు. ఇప్పటికీ వంటగ్యాస్ ధర రూ.974 రూపాయలకు పైగానే ఉందన్నారు. వ్యాపారస్తులు దీన్ని అదునుగా చూసి కృత్రిమ కొరతను సృష్టించి ధరలను మరింతగా పెంచుతున్నారని వారికి ప్రభుత్వం కొమ్ము కాస్తూ ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. నిత్యవసర సరుకులపై 12 నుండి 18% పన్నులు వేయడంతో అని వార్యముగా ధరలు పెరుగుతున్నాయని దీనికి తోడుగా విద్యా, వైద్యం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రావడంతో ప్రజలు అప్పులు చేస్తూ వడ్డీ కోరల్లో చిక్కుకొని సతమతమవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. మనదేశంలో యువత 65% వరకు ఉన్నా వీరిలో ఉపాధి, ఉద్యోగం కరువై ఎక్కువ సంఖ్యలో నిరుద్యోగులుగా తిరుగుతున్నారని అన్నారు. డిగ్రీలు, పీజీలు చదివిన వారు కూడా కూలీ పనులకు వెళ్లి కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. దళిత గిరిజన బ్యాక్‌లాగ్ పోస్టులు నింపడం లేదన్నారు. సైన్యంలో రిక్రూట్మెంట్ కొరకు యువత ఎదురుచూస్తున్న తరుణంలో అగ్నిపథ్ పేరుతో కాంటాక్ట్ ఉద్యోగులను నింపాలని చూస్తుందన్నారు. దీన్ని యువత పెద్ద ఎత్తున వ్యతిరేకించి ఆందోళనలు చేసిందన్నారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్, జూకంటి పద్మ వేలు రజిత, చంద్రశేఖర్, శ్రీవాణి, సురేందర్, అనిఫా, అజీమా, లతా, లలిత, శ్రీనివాస్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ కళాక్షేత్రం ప్రారంభం వాయిదా

9న వరంగల్ లోనే కాళోజీ అవార్డు ప్రదానం

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ ఈనెల 8వరకు వర్షాలే ఉన్నందున హనుమకొండ లో నిర్మించిన కాళోజీ కళాక్షేత్రంల ప్రారంభం వాయిదా పడినట్లు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. గురువారం కుడా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, కుడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తాత్కాలికంగా కాళోజీ కళాక్షేత్రం వాయిదాపడినా త్వరలోనే సిఎం, మంత్రుల తేదీలతో ప్రారంభం ఘనంగా జరుపుకుంటామన్నారు. 9న కాళోజీ జయంతి సందర్భంగా హరితకాకతీయ హోటల్‌లో కాళోజీపేరిట ఏర్పాటు చేసిన పురస్కారాన్ని ప్రజాకవి జయరాజుకు అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ, పేదలకోసం తపించిన కాళోజీ నారాయణ రావును తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యంగా సీఎం కేసీఆర్ ఉద్యమకాలం నుంచి గొప్పగా చూస్తున్నారన్నారు. కాళోజీ ఆకాంక్షల ప్రకారం సాకారమైన తెలంగాణ రాష్ట్రంలో కాళోజీ గౌరవాన్ని మరింతపెంచేలా సీఎం కేసీఆర్ అనేక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. కేసీఆర్‌ముఖ్యమంత్రి కాగానే కాళోజీ శతజయంతి సందర్భంగా వరంగల్ రూ.50 కోట్లతో 2.25 ఎకరాల్లో రాష్ట్రంలోనే అతిపెద్ద కళా కేంద్రాన్ని నిర్మించేందుకు ఇక్కడికి వచ్చి శంకుస్థాపన చేశారన్నారు. కాళోజీని అన్ని తరాలు గుర్తుంచుకునేలా రాష్ట్రంలోని ఏకైకహెల్త్ యూనివర్సిటీకి కాళోజీ నారాయణరావు పేరు పెట్టారు.కాళోజీ పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా ప్రఖ్యాత కళాకారులకు అవార్డు ఇస్తున్నదన్నారు. కాళోజీ కళాక్షేత్రం నిర్మాణం వేగవంతమైందని, త్వరలోనే పూర్తవుతుందని చెప్పారు. కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ 9న హరిత హోటల్‌లో ఉదయం కాళోజీ అవార్డు ప్రదానం, మధ్యాహ్నం కవి సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర రుణవిమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, నగర కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, కవులు, రచయితలు కాళోజీ ఫౌండేషన్ ప్రతినిధులు అంపశయ్య నవీన్, వీఆర్ విద్యార్థి, పొట్లపల్లి శ్రీనివాసరావు, పి.అశోక్ కమార్, కుడా పివో అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

13 న శ్వేతార్క ఆలయంలో నవరాత్రులు ప్రారంభం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట పట్టణంలోని స్వయంభు శ్రీశ్వేతార్క మూల గణపతి దేవాలయంలో గణపతి నవరాత్రోత్సవ కల్యాణోత్సవ వేడుకలు ఈనెల 13 నుండి 28 వరకు 16రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ వ్యవస్థాపకులు అయినవోలు అనంత మల్లయ్య శర్మ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 6 గంటలకు స్వామివారికి వివిధ రీతులలో ప్రత్యేక పదార్థములను ఉపయోగించి తిథి వారమును అనుసరించి అభిషేకమును నిర్వహిస్తారని, 12 గంటలకు మహిళలకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ఉంటాయని, సాయంత్రం 6 గంటలకు సాహిత్య సంస్కృతిక కార్యక్రమాలు జరుపబడతాయని రాత్రి 8 గంటలకు విశేషదర్బారు సేవ జరుపబడుతుందని తెలిపారు. అనంతరం అయినవోలు రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ ఈ సంవత్సరం గురు మదనానంద సరస్వతీ పీఠం ఆశ్రమ వేదపండితులు మహేశ్వరశర్మ, మల్లికార్జున శర్మ,అనంత ఆచార్యులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ అయినవోలు వెంకటేశ్వర్ల శర్మ, వైదిక కార్యక్రమ నిర్వాహకులు అయినవోలు రాధాకష్ణశర్మ, పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయికృష్ణ శర్మ, మేనేజర్ లక్కరవి,అసిస్టెంట్ మేనేజర్ దుర్గంసుధీర్,కార్యదర్శి పి.అరుణ్ రెడ్డి దేవాలయ పిఆర్‌వో మణిదీప్, ఉత్సవాల ఇన్చార్జి తుమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలి : జీఎంపీఎస్



నవతెలంగాణ-ఐనవోలు

రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్ల పంపిణీ వేగవంతం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిగుర్ల చేరాలు, మండల కార్యదర్శి నల్లబెట్ట చిన్నరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో గొర్రెలుమేకల పెంపకం దారుల సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం చేరాలు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చేరాలు, రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధి కోసం 2017లో గొర్ల పంపిణీ ప్రారంభించింది. గొర్ల పంపిణీ కోసం గొల్ల కురుమల ఏ లిస్టు, బిలిస్టు పేరుతో ఎంపిక చేసింది. రెండో విడత కోసం గొల్ల కురుమల అప్పులు తీసుకొచ్చి డీడీలు కట్టి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు గొర్ల పంపిణీ పూర్తి చేయకపోవడం దుర్మార్గమన్నారు. గొర్ల పంపిణీ గ్రామానికి 10 మంది చొప్పున పంపిస్తున్నారని ఇలా పంపిణీ చేయడం వల్ల ఎప్పటివరకు పూర్తయితుందో తెలియదని వారు అన్నారు. వెంటనే ప్రభుత్వం గొర్ల పంపిణీ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగే శీను, జక్కుల నర్సయ్య, ఉడుత భాస్కర్, బొమ్మకంటి యాకయ్య, రాజారపు సంపత్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి



నవతెలంగాణ-హనుమకొండ

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సెలవు రోజు కూడా పాఠశాలను నిర్వహిస్తున్న హనుమకొండ నక్కలగుట్టలోని శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవితో కలసి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో అబ్దుల్ హైకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలకు ఆటస్థలం, ఫైర్‌సేఫ్టీ విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ లేకుండా, అధికసంఖ్యలో విద్యార్థులను పాఠశాలలో చేర్పించుకుని పాఠశాల భవనం రెండవ అంతస్తులో రేకుల షెడ్డులు ఏర్పాటు చేసి వాటిలో కూడా తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఐపిఎల్, ఎస్‌పిఎల్ కోచింగ్ పేరుతో విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తు, ఒకేసారి మిగతా సంవత్సరాలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను కొనాలని విద్యార్థులను, తల్లిదండ్రులను పాఠశాల యజమాన్యం ఒత్తిడి చేసి అధిక ఫీజులకు మెటీరియల్ ను అమ్ముతున్నారని తెలిపారు. విద్యార్థుల నుండి ఆన్లైన్ పరీక్షల పేరిట అదనపు ఫీజులు వసూలు చేస్తూ దోచుకుంటున్నారన్నారు విద్యా సంవత్సరం పూర్తికాకముందే ఫీజులు చెల్లించాలని విద్యార్థులను మానసికంగా వేధిస్తూ తల్లిదండ్రులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. సి బ్యాచ్ పేరిట నడుపుతున్న శ్రీ చైతన్య స్కూల్ కి ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు లేకున్నా, సెంచరీ పాఠశాలలో శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం తరగతులను నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పెడుతున్న జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి కూతవేటు దూరంలో శ్రీ చైతన్య పాఠశాల ఉన్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. విద్య పేరుతో కార్పొరేట్ హంగులు సృష్టించి,విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులను వసూలు చేస్తూ మోసం చేస్తున్న శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ రుణాలపై సాంస్కృతిక ప్రదర్శన



నవతెలంగాణ-శాయంపేట

సూక్ష్మ చిన్న మధ్య తరహా సంస్థల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న రుణాలపై గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో గ్రామీణ ప్రాంత ప్రజలకు సాంస్కృతిక ప్రదర్శన ద్వారా కళాబృంద సభ్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామీ ణ ప్రాంతాలలో సూక్ష్మ చిన్న మధ్యతరహా సంస్థ అందిస్తున్న రుణాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారావ్యాపారం చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ,ఎస్టీలకు 35 శాతం సబ్సిడీ, జనరల్ 15శాతం, వికలాంగులకు 25 శాతం సబ్సిడీ అందజేస్తున్నట్లు తెలిపారు. ఏడవతరగతి ఉత్తీర్ణ సాధించిన ప్రతిఒక్కరు వ్యాపారం చేసుకోవడానికి డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎంఎస్ఎంఈ.జిఓవి.ఇన్ వెబ్‌సైట్లో లాగిన్ కావాలన్నారు.

గంజాయి అక్రమ రవాణాదారుల అరెస్టు

రూ.30 లక్షల విలువైన సరుకు స్వాధీనం

8 మంది అరెస్టు.. 4 కార్లు, ద్విచక్రవాహనం సీజ్

వివరాలు వెల్లడించిన కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

'నవతెలంగాణ' ఎఫెక్ట్

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో గంజాయిని అక్రమంగా రావాణా చేస్తున్న 8 మందిని పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద రూ.75 లక్షల విలువైన గంజాయిని, 4 కార్లు, ఒక రాయల్ ఇన్‌ఫీల్డ్ ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ తెలిపారు. కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజ్ కథనం ప్రకారం వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టడం, పూర్తిగా నిర్మూలించడంలో భాగంగా వరంగల్ పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్ ఆదేశాల మేరకు సెంట్రల్ డీసీపీ ఎం.ఏ.బారీ, కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ రమేష్, అల్లం రాంబాబు, పెండ్యాల దేవేందర్, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, ఎస్సైలు నర్సింహరావు, వంశీల పర్యవేక్షణలో గురువారం హసన్‌పర్తి ఎస్సై ఎం.సురేష్ పోలీసు సిబ్బందితో ఎల్లాపూర్ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఎల్లాపూర్ గ్రామశివారులో కొంతమంది అనుమానాస్పద వ్యక్తులు పోలీసు బృందాన్ని చూసి పరిగెత్తడం కనిపించింది. అనుమానం వచ్చిన పోలీసు బృందం వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద రూ.30 లక్షల విలువైన 150 ఎండు గంజాయి పాకెట్లను, 4 కార్లను, ఒక రాయల్ ఇన్‌ఫీల్డ్ ద్విచక్రవాహనం, 5 స్మార్ట్ ఫోన్‌లు, 2 కీప్యాడ్ ఫోన్‌లు స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసినట్లు కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ తెలిపారు. అరెస్టు చేసిన వారిలో కారు డ్రైవర్‌లు చిన్నవంగర వంపు తండాకు చెందిన దారావత్ రవి, వరంగల్ దేశాయిపేటకు చెందిన చిలుక సురేష్, తొర్రూర్ అమర్‌సింగ్ తండాకు చెందిన గుగులోతు హరిసింగ్, జాటోతు చంద్రు, జాటోతుప్రవీణ్, మహారాష్ట్ర అమరావతికి చెందిన సలాఉద్దీన్, అజాజ్‌ఖాన్, షేక్ సమీర్‌లు ఏసీపీ వెల్లడించారు. నేరస్తులను పట్టుకోవడంలో ప్రతిభకనబర్చిన టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌లు రమేష్, రాంబాబు, దేవెందర్, ఎస్సైలు నర్సింహరావు, వంశీ, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ మధు, ఎస్సై ఎం.సురేష్‌లను పోలీసు సిబ్బందిని వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవి.రంగనాథ్ అభినందించారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-హన్మకొండ

ప్రభుత్వం సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వివిధ జిల్లా, రాష్ట్రఉపాధ్యాయ సంఘ బాధ్యులు, బీఎస్‌పీ పార్టీ నాయకులు గురువారం డిమాండ్ చేసారు. రెగ్యులరైజ్ చేసేవరకు తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యోగులకు అండగా ఉంటామని బరోసా ఇస్తూ మద్దతు తెలిపారు. ప్రభుత్వ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ సమగ్రశిక్ష ఉద్యోగులకు మద్దతుహామిపత్రం ఇచ్చారు. తెలంగాణ సమగ్ర శిక్ష హన్మకొండ, వరంగల్ జిల్లాల కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని అప్పటివరకు మినిమం టైమ్‌స్కేలు వర్తింపచేయాలని గురువారం హన్మకొండ ఏకశిలా పార్క్ ధర్నాచౌక్‌లో ఏర్పాటు చేసిన నిరసన దీక్షాశిబిరంలో కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణుడివేషంలో ఉన్న సీఎం కేసిఆర్ చిత్రపటానికి పూజలు చేసారు. సీఎం కేసీఆర్ తమ మొరఆలకించాలని వేడుకున్నారు. కేసిఆర్ తమ గోడును ఆలకించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నెల 16 న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యో గుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు డైరెక్టరేట్ అఫ్ స్కూలు ఎడ్యుకేషన్ ముట్టడి తో పాటు హన్మకొండ, వరం గల్ జిల్లా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యములో రిలే నిరాహారదీక్ష, నిరసన ఉద్యమం మలివిడత 4 రోజులుగా జిల్లా కేంద్రం హన్మకొండ ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్నారు. వర్షాన్ని లెక్కచేయకుండా వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నారు. కృష్ణుణి అవతారంలో సమగ్రశిక్ష ఉద్యోగి రవికుమార్, ఉద్యోగుల పిల్లలకు కష్ణుణి అవతార వేషాధారణ వేసి నిరసన తెలిపారు. పోతరాజుల వేషంలో రవికుమార్, యాదగిరి వేసారు.

కార్యక్రమంలో ప్రభుత్వ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్, టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి మండల, జిల్లా,రాష్ట్ర బాధ్యులు,పిఆర్టీయూ తెలంగాణ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆర్.వెంకటేశ్, సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘ హన్మకొండ, వరంగల్ జిల్లాల జాక్ అధ్యక్ష కార్యదర్శులు మొగిలిచెర్ల శ్రీనివాస్, కె.శ్రీనివాస్, శశిధర్, శ్రీదర్ గౌడ్, నాయకులు మనోజ, స్వాతి,జ్యోతి, రాజేశ్వరి, దుగ్గొండి సరిత, రాజు,షఫి, రాంప్రసాద్, సుద్దాల ఆనందం,ఉమ, పబ్బు రాజు హిమాసాగర్, శ్రీకాంత్, తదితర నాయకులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు జిల్లాలలోని అన్ని మండలాల సమగ్రశిక్షఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నాగార్జున స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని నాగార్జున స్కూలులో కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు గోపికలుగా, శ్రీకష్ణుని వేషాధారణలో అందరినీ ఆలరించారు. పాఠశాల యజమాన్యం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుర్రం అశోక్, ప్రిన్సిపాల్ వినేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

జీడబ్ల్యూఎంసీ అధ్యక్షులు నద్దునూరి రాజేష్ ఖన్నా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గత 20 ఏళ్ల నుండి పనిచేస్తున్నం తెలంగాణ సాధన పోరాటంలో కరోనా సమయంలో ప్రాణాలను అడ్డంపెట్టి మేము సైతం పోరాటం చేశాం ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటా గడప గడప తిరుగుతూ ప్రజలకు అవగాహన తెలియజేసే కార్మికులు మా మున్సిపల్ అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను రెగ్యులరేషన్ (పర్మినెంట్) చేయాలని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ వారిని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ బీఆర్టియు హనుమకొండ జిల్లా అధ్యక్షులునాయినిరవి, జీడబ్ల్యుఎంసీ అధ్యక్షులు నద్దునూరి రాజేష్ ఖన్నా, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు పడాల రామ్మూర్తి, మేకల సమ్మయ్య, లెల్లెళ్ళ కిరణ్, బొక్క రాజేష్, సాంబరాజు, శ్రీనివాస్, దడిగల, రవి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
జనగామ
3
శుక్రవారం | సెప్టెంబర్ 08, 2023 | www.navatelangana.com

బాలయేసు పూర్వ విద్యార్థి ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ-దేవరుప్పుల



బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల పూర్వ విద్యార్థి బిట్ల వైష్ణవి 2023-నీట్‌లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 3000 ర్యాంక్ సాధించి మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు పొందినందుకు పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైష్ణవిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బిట్ల వైష్ణవి మాట్లాడుతూ నర్సరీ నుంచి పదవ తరగతి వరకు ఇదే పాఠశాలలో చదువు నేర్పిన గురువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు, ఉపాధ్యాయులు ఖాజా, మదన్మోహన్, మహేష్, పాషా, మాధవి, అనిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ-లింగాలఘనపురం



జనగామ మండల కేంద్రంలోని నందన్ గార్డెన్స్ నందు గురువారం మండలంలోని కళ్లెం గ్రామ వాస్తవ్యులు మాజీ సర్పంచ్ జిల్లెల రామ క్రిష్టారెడ్డి మనుమరాలి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆశీర్వదించారు. వీరితో పాటు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఉపేందర్, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు పీఏసీఎస్ డైరెక్టర్ బాలరాజు, నాయకులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, మదార్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘాల మద్దతు

నవతెలంగాణ-దేవరుప్పుల



విద్యా శాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులుగా సేవలందిస్తున్న వారందరికీ ఉద్యోగ భద్రత, మినిమం టైం స్కేల్‌ని అందించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ఉపాధ్యాయ సంఘాలు టిపిటిఎఫ్, డిటిఎఫ్, టిపియూఎస్ మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. దీక్షలో పాల్గొన్న ఉద్యోగులను ఉద్దేశించి ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాలకవర్గం శ్రమదోపిడి చేస్తుందని, పండుగ పూట కూడా రోడ్డుపైకి వచ్చి దీక్షలు చేసే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని, పూర్తిగా కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేస్తామని మాట్లాడిన ముఖ్యమంత్రి మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. తక్షణమే కనీస వేతనాలు చెల్లించేలా తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల తిరుపతిరెడ్డి హామీ ఇచ్చారు. చిన్నారులకు కృష్ణుడి గోపికల వేషాధారణలతో వినతి పత్రం అందజేశారు. సంఘీభావం తెలిపిన వారిలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య, కార్యదర్శి వినయ్, నల్లనాగుల రాజు, ప్రతినిధులు వరప్రసాదరావు, గణేష్, లక్ష్మణ్‌జీ, మాచర్ల ప్రభాకర్, రాజిరెడ్డి, టిపియూఎస్ ప్రతినిధులు కోటి, వంగ మల్లారెడ్డి, గునికంటి యాదగిరి, ఉగ్ర రాములు, ఏ.రాజకిరణ్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.యాదయ్య, ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యుడు చుక్కయ్య, సమగ్ర శిక్ష ఉద్యోగులు కర్ణాకర్ రెడ్డి, జ్ఞానానందం, బుర్ర యాకస్వామి, లవన్ కుమార్, నజియా, సునీత, రాజశ్రీ, పుష్పలత, జి.సునీత, రాధిక పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మంచినీళ్ల కనకయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబానికి అండగా గ్రామానికి చెందిన రెయిన్ బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో యూత్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుఅందజేశారు. ఈ కార్యక్రమంలో అనూప్, తరుణ్, రవిగౌడ్ పాల్గొన్నారు.

50 కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన ఎల్లంపల్లి ఉప్పలయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని జెడ్పీటీసీ ఇల్లెందుల బేబీ శ్రీనివాస్ పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ అబ్బరబోయిన నాగరాజ్, గ్రామ శాఖ అధ్యక్షులు నూకల మల్లేష్ యాదవ్, మాజీ పాక్స్ డైరెక్టర్ కుంబోజి శ్రీనివాస్, మండల ఎస్సీసెల్, నాయకుడు వార్డ్ మెంబర్ జోగు స్వామి, సీనియర్ నాయకులు తాళ్ళపల్లి శ్రీనివాస్, మళ్ళం లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ టికెట్‌కు కొన్నే సంపత్ దరఖాస్తు

నవతెలంగాణ-రఘునాథపల్లి



బీజేపీ జనగామ అసెంబ్లీ నియోజకవర్గానికి రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామానికి చెందిన రాష్ట్ర రజక సంఘం నాయకుడు కొన్నే సంపత్ గురువారం హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. మోడీ నాయకత్వంలో దేశంలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని సంపత్ తెలిపారు. త్వరలో గ్రామ గ్రామాన ప్రచారానికి శ్రీకారం చూడుతానని తెలిపారు. ఖచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

బంగారు మైసమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలం కేంద్రంలోని బంగారు మైసమ్మ దేవాలయ నిర్మాణానికి 16,000 రూపాయలు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, దీప్తి గ్రూప్ ఆఫ్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో లింగాలఘణపురం మండల సర్పంచ్ సాదం విజయ మనోహర్, పీఏసీఎస్ చైర్మన్ మల్ల శ్రీశైలం, గట్టగల్ల భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ ఉప్పలయ్య, కె.కుమార్ స్వామి, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కులను హరిస్తున్న బీజేపీ

తమిళనాడులో 19-21 వరకు జాతీయ మహాసభలు

నవతెలంగాణ-జనగామ



దేశంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆదివాసీ హక్కులను హరిస్తుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తేజావత్ గణేష్ నాయక్ విమర్శించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ 19, 20, 21 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని నమక్కల్ జిల్లా కేంద్రంలో ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు దేశవ్యాప్తంగా 450 మంది ఆదివాసీ ఉద్యమ నాయకులు ప్రతినిధులుగా హాజరవుతున్నారని తెలిపారు. ముఖ్య అతిథులుగా బృందాకారత్, చైర్మెన్ డా.మిడియం బాబురావు, కన్వీనర్, త్రిపుర మాజీ మంత్రి జతిన్ చౌదరిలు పాల్గొంటారని తెలిపారు. మహాసభల ముగింపురోజు ప్రదర్శన, బహిరంగ జరుగుతుందని, బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై జాతీయ మహాసభల్లో చర్చించి పలు తీర్మానాలను ఆమోదిస్తున్నట్లు తెలిపారు. ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి, భూక్య చందు నాయక్, డివైఎఫ్ఐ సోషల్ మీడియా కన్వీనర్ భాషపాక విష్ణు, పట్టణ అధ్యక్షులు వల్లబోదు కళ్యాణ్, నాయకులు సాయికుమార్, కచ్చిగల వెంకటేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేణుగోపాస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలో నెల్లుట్ల గ్రామంలోని వేణు గోపాల స్వామి దేవాలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ కృష్ణుడి డోలాహరణం కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేదలపై భారం మోపిన కేంద్ర ప్రభుత్వం

ధరలు తగ్గించాలని సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీలు

నవతెలంగాణ-లింగాలఘనపురం









కేంద్ర ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలు పెంచి నిరుపేదల ప్రజలపై అధిక భారం మోపిందని సీపీఎం మండల కమిటీ సభ్యుడు తూటి దేవదానం ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో సీపీఎం జిల్లా కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1 నుంచి 7వరకు నిర్వహించే నిరసన కార్యక్రమంలో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేటు పెట్టుబడిదారులకు రాయితీలు కల్పిస్తూ సామాన్య ప్రజానీకంపై పన్నుల రూపంలో అధిక మొత్తంలో వసూలు చేసి కార్పొరేట్లకు ధారదత్తం వ్యక్తం చేస్తుందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తివైఫల్యం చెందిందని ఆరోపించారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు గోసంగి శంకరయ్య మబ్బు ఉప్పలయ్య, వెంకటేష్, కడారి శ్రీను, నల్ల కుమార్, కొప్పు ఉప్పలయ్య, గుగ్గిల సుధాకర్, పాలమాకుల బిక్షపతి, లగ్గాల రమేష్, రవి, యాకన్న, మరి మీనా, లత, సుశీల, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి : కేంద్ర బీజేపీ ప్రభుత్వం పేదలపై భారాలు మోపి కార్పోరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇచ్చే ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. సీపీఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రం బస్టాండ్ సెంటర్లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఎం రాపర్తి రాజు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ల గడిచిన బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయడం లేదని విమర్శించారు. ప్రజలపై ధరల భారాన్ని మోపారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులు అంబానీ ఆదానిలకు దోచిపెడుతోందని తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలి కార్పొరేటు సంస్థలపై ఆదాయపు పన్ను 50శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి పనులు సక్రమంగా అమలు అయ్యేలా అదనంగా మూడు రేట్లు నిధులు కేటాయించాలన్నారు. విద్యా వైద్య సౌకర్యాలను ప్రజలకు ఉచితంగా అందించాలన్నారు. సీపీఎం నాయకులను అరెస్ట్ చేసి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, పార్టీ మండల నాయకులు మైలారపు వెంకటేశ్వర్లు, కాసాని పుల్లయ్య, గోళనుకొండ చక్రపాణి, కడారి ఐలయ్య, తోటకూరి నరేష్, పులిగిల్ల రాజు, పసుల డానియల్, దైద డానియల్, సాగ సాంబరాజు, బైకానీ యాకన్న, తోటకూరి రాజు, పులిగిల్ల వేణుగోపాల్, తోటకూరి శంకర్, కాసాని ప్రవీణ్, కడారి యాదగిరి, పుట్టల అంజమ్మ, కుమ్మరికుంట్ల పోచమ్మ, బంద యాదమ్మ,సజ్జన రమ, గణపాక యాదలక్ష్మి, కడారి యాదగిరి, తోకల స్వప్న, ముసపెట్ల మమత, గట్టు స్వరూప, పుల్ల రాజేశ్వరి, మంత్యూర్ ఎల్లమ్మ, గంధమల్ల వెంకటలక్ష్మి, మల్కాపురం ఉమారాణి పాల్గొన్నారు.

జనగామ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుదాం అని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సీపీఎం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం స్థానిక నెహ్రూ పార్క్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. దీంతో కిలోమీటర్ వరకు సిద్దిపేట జనగామ జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో సీపీఎం నాయకులకు పోలీసులకు తీవ్రవాగ్వాదం తోపులాట చోటుచేసుకుంది. సీపీఎం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర సరుకుల ధరలు వెంటనే తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను మొదలు పెట్టాలన్నారు. మహిళలపై రోజురోజుకు దాడులు, అత్యాచారాలు పెరిగిపోయి వారి బతుకులు చిద్రం అయ్యాయన్నారు. దేశంలో కులమత ఘర్షణలు పెరిగిపోతున్నాయన్నారు. వీటికి కారణమైన బీజేపీ హిందుత్వం పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిత్యవసర సరుకులు పెరగడానికి ప్రభుత్వాలే కారణం అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి. అజారుద్దీన్, బెల్లంకొండ వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి, బోట్ల శ్రావణ్ బాల్నే వెంకట మల్లయ్య,సందీప్, నాయకులు భాషపాక విష్ణు, కచ్చగల వెంకటేష్, భూమాద్రి వెంకటేష్, దామెర అబ్రహం లింకన్,తేజావత్ గణేష్,సిల్వర్, ఉపేందర్, ఎర్ర రజిత, ఎండి నాజియా, మున్సిపట్ల జయ, కందుకూరి కస్తూరి, అంజమ్మ, భాగ్య, పద్మ, రమ, మమత, టాచూరి గణేష్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : నియోజకవర్గంలో సీపీఎం పాలకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వేదిక విధానాలకు నిరసనగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయడం లేదని విమర్శించారు. ప్రజలపై ధరల భారాన్ని మోపి కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని తీవ్రంగా మండిపడ్డారు. సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితుల నేపథ్యంలో తక్షణమే అనుకూల విధానాలు చేపట్టాలని కోరారు. నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని విద్య వైద్య సౌకర్యాలను ప్రజలకు ఉచితంగా అందించాలన్నారు. ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సోమసత్యం, నాయకులు సోమ అశోక్, బెల్లి సంపత్, మూస్కుఇంద్రారెడ్డి, సోమన్న, పనికిర రాజు, పనికర భాస్కర్, చెరుపెల్లి కొమురయ్య, సిఐటియు నాయకులు ఏనుగతల వెంకన్న, తోటరాజు,వేల్పుల కుమార్, వేల్పుల ఎల్లయ్య సాంబాజి, కొమురయ్య పాల్గొన్నారు.

మాయమవుతున్న పురాతన కట్టడాలు, మట్టిగుట్టలు

దందా చేస్తూ దండుకుంటున్న అక్రమార్కులు
పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

నవతెలంగాణ-జఫర్‌గడ్





మండల కేంద్రంలోని పురాతన కట్టడాలు, గుట్ట చుట్టూ ఉన్న గుట్టలు, మండలంలోని రేగడితండ గ్రామపంచాయతీ పరిధిలోని కేజీతండా నుండి రేగడి తండ వరకు కట్టడాలను సైతం అక్రమార్కులు వదలకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. అక్రమార్కులు అక్రమంగా మట్టిని తరలిస్తున్న, అధికారులు పట్టించుకోవడంలేదని, అధికారుల, ప్రజా ప్రతినిధుల కన్ను సన్నల్లోనే అక్రమార్కులు మట్టి దందా కొనసాగిస్తున్నారని విమర్శలువస్తున్నాయి. మట్టి అక్రమ రవాణా జేసీబీ యజమానులు, ట్రాక్టర్ యజమానులు కలిసి మట్టి దందా కొనసాగిస్తున్నారు.

ఎక్కడపడితే అక్కడ తోడేస్తున్నారు...

పురాతన కట్టడాలు, వాగు కట్టడాలు, గుట్ట కట్టడాలను సైతం కూడా తోడేస్తూ ట్రాక్టర్, జేసీబీ యజమానులు లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. మమ్ములను అడిగేవారు లేరని యథేచ్ఛగా మట్టి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కేజీ తండాలోని కట్ట మొత్తం తొలగించడంతో భారీ వర్షాలు కురిస్తే పంట చేనుతో పాటు కేజీతండాకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎంత చెప్పినా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పట్టించుకోని మట్టి అక్రమ రవాణాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అక్రమంగా మొరం తరలిస్తున్నారు : రాజేందర్,



జాఫర్‌గడ్ చరిత్రకు ఆనవాళ్లుగా ఊరు చుట్టు ఉన్నా కాలువ కట్టమట్టిని పట్టపగలు అక్రమంగా తరలిస్తున్నా చోద్యం చూస్తున్న ప్రజా ప్రతినిధి, అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా మట్టి తరలించే ప్రయత్నం మానుకోవాలని, మన ఊరు చరిత్రకు సజీవ సాక్షాలుగా ఉన్నా చరిత్ర కట్టడాలను ధ్వంసం చేయవద్దు అని గ్రామస్తులు కోరుతున్నారు.



చిన్న జీయర్ స్వామి తప్పిదం

వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అపశృతి
సీతమ్మ, లక్ష్మణ స్వామి విగ్రహాల తారుమారు - విరిగిన ధ్వజస్తంభం

నవతెలంగాణ-పాలకుర్తి



దక్షిణ అయోధ్యగా భద్రాద్రిగా వల్మిడిలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని టూరిజం ప్యాకేజీలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు ఆలయాన్ని అన్ని హంగులతో నిర్మాణం చేసి సీతారామచంద్ర స్వామి విగ్రహాలను పునఃప్రతిష్ఠించేందుకు ఈనెల 4న అంగరంగ వైభవంగా ప్రతిష్టాపన కార్యక్రమంతో పాటు ఆలయ ప్రారంభ కార్యక్రమాన్ని చేపట్టారు. 4న చేపట్టిన సీతారామచంద్రస్వామి విగ్రహ పునఃప్రతిష్టాపన కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాలను పునఃప్రతిష్ఠింప చేశారు. చిన్న జీయర్ స్వామి తప్పిదం వల్ల ఎడమవైపు ఉండాల్సిన సీతమ్మ విగ్రహాన్ని కుడివైపున, కుడి వైపున ఉండాల్సిన లక్ష్మణ స్వామి విగ్రహాన్ని ఎడమవైపున ప్రతిష్ఠించడంతో విమర్శలు వెల్లువెత్తుచున్నాయి. హిందూయిజాన్ని ప్రేరేపిస్తూ కులాలన్నీ విడివిడి గానే ఉండాలంటూ సమాజానికి హితబోధ చేస్తున్న త్రిదండి చిన్న జీయర్ స్వామి తప్పిదం కంచె చేను మేస్తే అన్న చందంగా ఉందనే విమర్శలు వెలువెత్తుచున్నాయి. అష్టమి రోజు బుధవారం సాయంత్రం ధ్వజస్తంభం క్రేన్ సహాయంతో ప్రతిష్ఠించేందుకు తరలిస్తుండగా అపశృతి చోటు చేసుకుంది. ధ్వజస్తంభం ఎత్తుతున్న క్రమంలో క్రేన్ బెల్టులు తెగడంతో ధ్వజస్తంభం మూడు ముక్కలైంది. ఈ విషయాన్ని దాచిపెట్టడానికి ధ్వజస్తంభం ముక్కలను చెత్తకుప్పలో పడవేశారు. వల్మీడీలో సీతారామచంద్రస్వామి విగ్రహాలు లాంటివి దేశంలో ఎక్కడ లేవని, పునర్ ప్రతిష్టాపనలో చినజీయర్ స్వామి తప్పిదం వల్ల, ధ్వజస్తంభం విరగడం ఈ ప్రాంత ప్రజల మనోభావాలు మంటల్లో కలిశాయని బిజెపి నాయకులు ఆరోపించారు. గురువారం వల్మిడీని సందర్శించిన బిజెపి నాయకులు విగ్రహాల తారుమారుతో పాటు ధ్వజస్తంభం విరగడాన్ని పరిశీలించారు. ఎలాంటి ప్రణాళిక లేకుండానే హంగులు ఆర్భాటాలతో కార్యక్రమాలు నిర్వహిస్తే తప్పిదాలు తప్పవని బిజెపి నాయకులు ఆరోపించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ





నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశిస్తూ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు 145 రోజులు 12 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలను కలుపుతూ 4081 కిలోమీటర్ల భారత్ జూడో యాత్ర పేరుతో యాత్ర మొదలు పెట్టి పూర్తి చేసి నేటికీ సంవత్సరం అయిన సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ర్యాలీ తీస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం నాయకురాలు ఝాన్సీ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సుధాకర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ కంచరాములు, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింహరావు, రాపాక సత్యనారాయణ, పెద్ది కృష్ణమూర్తి, మోటి శ్రీనివాసు, బొట్ల నర్సింగరావు, ఎంపీటీసీలు పరశురాములు, బాలరాజు, సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీషు, ఆకు లక్ష్మయ్య, పట్టు శ్రీనివాస్, బండారు శ్రీనివాస్, జయ మల్లేష్, వేముల మల్లేష్ పాల్గొన్నారు.

పాలకుర్తి : హత్ సే హత్ జోడో కార్యక్రమం విజయవంతమై సంవత్సరం పూరైన సందర్భంగా గురువారం పాలకుర్తి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా మీదుగా భారీ బైక్ ర్యాలీతో పాటు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల అధ్యక్షుడు గెరగాని కుమారస్వామి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాఎగరవేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక సేనా అధ్యక్షులు చక్రాల రఘు, జిల్లా ఉపాధ్యక్షులు అనుముల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కారుపోతుల శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలగం కుమార్,జిల్లా సేవాదళ్ ఆర్గనైజర్ గుగ్గిళ్ల ఆదినారాయణ,ఎస్టీసెల్ మండల అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదాసు హరీష్, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య, ముత్తారం గ్రామ అధ్యక్షులు బొమ్మగాని భాస్కర్, ఈరవెన్ను అధ్యక్షులు బీర్రు సోమయ్య, పెద్దతండా (బి) అధ్యక్షులు లాకవత్ రవి, పాలకుర్తి వార్డు మెంబర్ గాదెపాక ఎల్లయ్య, కమ్మగాని రామ చంద్రు, నీరటి చంద్రయ్య, పెనుగొండ రమేష్, బైరు భార్గవ్, ఏడెల్లి దండయ్య, కొంగరి రాములు, పన్నీరు వెంకన్న పాల్గొన్నారు.

రైతాంగ ఉద్యమానికి సిద్ధం కావాలి : సంయుక్త కిసాన్ మోర్చా

నవతెలంగాణ-జనగామ



మోడీ ప్రభుత్వం ఢిల్లీలో రైతు ఉద్యమానికి లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలపై చేసిన మోసానికి నిరసనగా దేశ వ్యాప్తంగా రెండో దశ రైతాంగ ఉద్యమానికి సన్నద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఆది సాయన్నలు పిలుపు నిచ్చారు. స్థానిక సీపీఎం జిల్లా కార్యాలయంలో గురువారం సంయుక్త కిసాన్ మోర్చా జనగామ జిల్లా సన్నాహక సమావేశం తెలంగాణ వ్యవసాయ రాష్ట్ర కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళంపల్లి జనార్ధన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోతుకనూరి ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా చందు నాయక్ ఆది సాయన్నలు పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 9, 2021న ప్రధాన మంత్రి మోడీ లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీల ఆధారంగా ఢిల్లీని ఘెరావ్ చేసిన రైతు ఉద్యమం తాత్కాలికంగా విరమించుకుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలైన కనీస మద్దతు ధరల చట్టం, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరణ, దేశంలో రైతులందరికీ రుణాల ఏకకాలంలో మాఫీ, కేంద్ర మంత్రి అజయ్ మిశ్రా కొడుకును కఠినంగా శిక్షించాలని, రైతు ఉద్యమకారులపై కేసుల ఎత్తివేత వంటి హామీల అమలు చేయలేదన్నారు. రైతులను మోడీ ప్రభుత్వం చేసిన మోసాన్ని మళ్ళీ ప్రజలలోకి తీసుకువెళుతూ దేశ వ్యాప్తంగా రెండో దశ రైతు ఉద్యమం ప్రారంభించాలని సంయుక్త కిసాన్ మోర్చా నిర్ణయించిందన్నారు. దీంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో 2011 సాగుదారుల చట్టాన్ని అమలు చేసి కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు, ప్రభుత్వ పథకాల లబ్ది అందించాలి అని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరంతో పాటు గతసంవత్సరంలో తీవ్రంగా పంట నష్టపోయిన రైతులకి నష్టపరిహారం అందించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో రూ.2 లక్షల కోట్ల కేటాయించాలని 200 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. డిమాండ్లను సాధించుకోవడానికి దేశవ్యాప్తంగా రైతు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామనిహెచ్చరించారు. అందులో భాగంగానే సంయుక్త కిసాన్ మోర్చా జనగామ జిల్లా సదస్సు సెప్టెంబర్ 30వ తేదీన నిర్వహించనున్నట్లు నిర్ణయించామని తెలిపారు. ఈ సదస్సులో రైతు సమస్యలను చర్చించి పలు నిర్ణయాలు తీసుకొన్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలోసంయుక్త కిసాన్ మోర్చా నాయకులు వివిధ సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండల గట్టుమల్లు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ బీరయ్య, రామావత్ మీ ట్యా నాయక్, రైతు సంఘాల నాయకులు చొప్పరి సోమయ్య, వెంకటయ్య, వెంకటరెడ్డి, జోగు పరశురాములు, కోయల్ కార్ సాయి, ప్రకాష్, రాములు, పద్మ, వజ్రమ్మ, విజయ కుమార్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి అభయ ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఐఐటి మండిలో సీటు సాధించిన చెర్లపాలెం గ్రామానికి చెందిన పేద విద్యార్థిని ధర్మారపు వాణిశ్రీ కి అభయ ఫౌండేషన్ విద్యార్థిని చదువు నిమిత్తం స్మైల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిట్టిమల్ల మనోజ్ కుమార్ ల్యాప్ టాప్ అందించారు. మూడేళ్ల పాటు ఏడాదికి రూ.50 వేల చొప్పున రూ.1.50 లక్షల హాస్టల్ ఫీజు చెల్లించేందుకు అభయ ఫౌండేషన్ ప్రతినిధులు అంగీకరించారు. ఈ సందర్భంగా 100స్మైల్స్ ఫౌండేషన్ ఫౌండర్ చిట్టిమల్ల మనోజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, వారి ప్రతిభను గుర్తించి సానబెడితే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. చెర్లపాలెం విద్యార్థిని వాణిశ్రీ ప్రతిష్టాత్మక మండి ఐఐటీ కళాశాలలో సీటు సాధించడం గర్వకారణం అని తెలిపారు. ఏ ఒక్క పేద విద్యార్థి ఫీజులు చెల్లించలేక చదువు మధ్యలో ఆపకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో 100 స్మైల్ ఫౌండేషన్ సలహాదారు చిట్టిమల్ల మహేష్, విద్యార్థిని తండ్రి ధర్మారపు నాగయ్యలు పాల్గొన్నారు.

కుటుంబాలకు అండగా ఉంటాం : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల శ్రావణ్ కుమార్ ఇటీవల బైక్ యాక్సిడెంట్‌కు గురై నిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే మంత్రి స్పందించి చికిత్సకు అవసరమైన 2,00,000 రెండు లక్షల ఎల్‌ఓసిని సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరు చేయించి, వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకి గ్రామ సర్పంచ్ లింగన్న గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని ప్రారంభించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లోని మోడల్ స్కూల్ బాలిక వసతి గృహాన్ని ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోత్ సాయికుమార్ కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ శశాంకకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు మోడల్ స్కూల్ వసతి గృహాన్ని ప్రారంభించకపోవడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఎన్నో సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారన్నారు. పాఠశాలలో, కాలేజీలో సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కనీస వసతులు లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. మోడల్ స్కూల్ వసతి గృహం ప్రారంభించకపోవడంతో విద్యార్థులు సుమారుగా ఐదు కిలో మీటర్ల నడుచుకుంటూ చదువుకుంటున్న పరిస్థితి ఉందని, తక్షణమే హాస్టల్ కావాలని విద్యార్థులు వేడుకుంటున్నారు. వసతి గృహం ప్రారంభించక పోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కలెక్టర్ శశాంక్ మాట్లాడుతూ తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేసి హాస్టల్‌ని ప్రారంభించడం కోసం పూర్తి ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు గుగులోత్ సూర్య ప్రకాష్, బానోత్ సింహాద్రి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మానుకోటలో లోక్ అదాలత్

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మహబూబాబాద్ ఆధ్వర్యంలో మానుకోట కోర్టు ఆవరణలో ఈనెల 9న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నారని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ తెలియజేశారు. ఈ లోక్ అదాలత్‌లో అన్ని రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, భూతగాదా, కుటుంబ, వివాహ సంబంధ, మోటారు వాహన యాక్సిడెంట్, ఎలక్ట్రిసిటీ, బ్యాంకు, చిట్‌ఫండ్ కేసులు చెక్ బౌన్స్, ప్రిలిటీగేషన్ కేసులు ఇరుపక్షాల అంగీకారంతో రాజీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని జడ్జి తెలిపారు. అత్యధిక కేసులు రాజీ అయ్యే విధంగా న్యాయవాదులు, పోలీసు, ఇన్సూరెన్స్ కంపెనీల వారు సహకరించవలసిందిగా జడ్జి తెలిపారు. వచ్చే శనివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ఏర్పాట్లను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సురేష్ పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

సంక్షేమ సారథి సీఎం కేసీఆర్ : వేణు



నవతెలంగాణ-కొత్తగూడ

ప్రజా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతూ ప్రజలకు ఏ లోటు లేకుండా సంక్షేమ పథకాలను అందజేస్తున్న సంక్షేమ సారథి సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో బీటీ రోడ్ల అభివృద్ధి కోసం సుమారు 7 కోట్ల నిధులను మంజూరు చేసిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతి రాథోడ్, ములుగు జెడ్పీ చైర్మన్, ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాలలో రోడ్ల అభివృద్ధి కోసం కృషి చేసిన సీఎం, మంత్రి సత్యవతి రాథోడ్, జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ములుగు నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా గెలిచి ఈ ప్రాంత ప్రజల మౌలిక వసతులు, రోడ్ల అభివృద్ధి ఈనాడు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రానున్న రోజుల్లో కొత్తగూడ గంగారం ఏజెన్సీ మండలాలు బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో అభివృద్ధిలో ముందు వరుసలో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ జవహర్ లాల్ నెహ్రూ, పోగుళ్లపల్లి సర్పంచ్ అజ్మీరా మంగమ్మ రవి, రామన్నగూడం సర్పంచ్ బానోత్ సుగుణ కిషన్, మండల నాయకులు భానోత్ వీరన్న, మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి, గ్రామఅధ్యక్షులు దారం సమ్మయ్య, బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ నాయకులు గుగులోత్ సురేష్,నాయకులు సిరిగిరి సురేష్, సల్లూరి సారంగపాణి,బానోత్ పరమేష్, బానోత్ రమేష్ నాయక్, గట్టయ్య, జితేందర్, నక్క సాంబయ్య, గుగులోత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని సోమారపు కుంటతండాకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వెళ్లి తిరిగి బీఆర్ఎస్‌లో చేరగా ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తాం అన్నారు. అలాగే, కంటాయపాలెం మాజీ సర్పంచ్ పల్లె సర్వయ్య, హరిపిరాల, దుబ్బ తండా, మంగళి సాయి తండాకు చెందిన కాంగ్రెస్ నేత జాటోత్ భాస్కర్ లు 20 మంది, బీఆర్ఎస్ సీనియర్ నేత పోనుగోటి సోమేశ్వర్ రావు అధ్వర్యంలో పార్టీలో చేరగా, ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరుతున్నామన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మరో సారి పార్టీని గెలిపించడానికి శాయ శక్తుల కృషి చేయాలన్నారు.

శంకర్‌నాయక్‌ను గెలిపించుకుంటాం మంత్రిగా చూస్తాం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ని మూడోసారి గెలిపించాలి మంత్రిగా చూడాలనేదే ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షాన్ని అన్నారు.తండాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రభుత్వం తండాల అభివృద్ధికి కృషి చేస్తుందని జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, సర్పంచుల పురం జిల్లా అధ్యక్షులు మాదారపు సత్యనారాయణ రావు అన్నారు. ఐటీడీఏ నిధుల ద్వారా కేసముద్రం మండలంలోని వివిధ తండాలకు రోడ్లు నిర్మించడానికి 33 కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల పార్టీ కార్యాలయంలో గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత పాలకులు గిరిజనుల అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తండాలను గ్రామపంచాయతీలుగా చేసి వేలకోట్ల రూపాయలతో మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. ఐటీడీఏ ద్వారా రోడ్ల నిర్మాణానికి మంజూరు చేసిన సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే శంకర్ నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి ఎంపీ కవిత పరామర్శ



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు కట్ల రాజు తండ్రి కట్ల సత్తయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీ మాలోత్ కవిత గురువారం బాధిత కుటుంబాన్ని కలిసి ఓదార్చి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, జిల్లా కోఆప్షన్ సభ్యులు యాకూబ్ పాషా, మండల పార్టీ అధ్యక్షుడు రామ్ సింగ్, మండల కో ఆప్షన్ మోసీన్ బేగ్ ఉన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి : సీపీఎం



నవతెలంగాణ-తొర్రూరు

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్లో సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వతిరేక విధానాలపై, పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పేదలపై భారాలు మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును వ్యతిరేకించాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చి పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని, వచ్చే ఎన్నికల్లో ప్రజా క్షేత్రంలోకి వచ్చి ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. మోడీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలపై అధికభారాలు మోపుతూ భారతదేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేయడమే కాకుండా.. ప్రభుత్వ సంస్థలన్నింటిని అంబానీ, ఆదానీలకు కట్టబెడుతూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా ఆలోచిస్తున్న మోడీ ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలికి, ఇచ్చిన హామీలను అమలు చేసి, పెంచిన నిత్యవసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సీపీఎం ఆధ్వర్యంలో ప్రజలందరినీ కలిపి ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంటాయపాలెం ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, సీపీఎం నాయకులు సోమిరెడ్డి, జమ్ముల శ్రీనివాస్, గుడ్డేటి సాయిమల్లు, జంజిరాల శంకర్, ఉమ్మగాని యాకయ్య, తిమ్మిడి రవి, లక్ష్మయ్య, బిక్షపతి పాల్గొన్నారు.

నరసింహులపేట : బిజెపి ప్రభుత్వం పేదలపై భారాలు మోపి కార్పోరేట్లకు లక్షల కోట్లు రాయితీలు ఇచ్చే ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ డిమాండ్ చేశారు. సీపీఎం పిలుపు మేరకు సెప్టెంబర్ 1 నుండి 7 వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో మోహన్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ల గడిచినా బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయడం లేదని విమర్శించారు. విద్యా వైద్య సౌకర్యాలను ప్రజలకు ఉచితంగా అందించాలని, ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని మోహన్ డిమాండ్ చేశారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మానుకోట ఎమ్మెల్యే



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామాన్ని జిల్లాలోని నంబర్ వన్ గ్రామంగా మార్చిన మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్‌కు మా గ్రామ ప్రజలం జీవితాంతం రుణపడి ఉంటామని గ్రామ సర్పంచ్ చింతకుంట్ల యాకన్న ఉప సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్‌లు అన్నారు. మండలంలోని బ్రాహ్మణ కొత్త పెల్లి గ్రామంలో మాలుబండ నుండి శ్రీహరి తండా మీదుగా సోమారకుంట తండకు వెళ్లే రోడ్డును బీటీ రోడ్డుగా రెండు కోట్ల 25 లక్షలతో మంజూరు ఇప్పించినందుకు కేసిఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే శంకర్ నాయక్ చిత్రపటాలకు ఆ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లు మురళితో కలిసి పాలాభిషేకం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు గ్రామ అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఈ బ్రాహ్మణ కొత్తపల్లిని ఇంత అభివృద్ధి చేసినందుకే జిల్లాలోని అన్ని గ్రామాలతో పోటీ పడితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 9 అవార్డులు ప్రకటించిందన్నారు. మాలుబండ నుండి శ్రీహరి తండా మీదుగా సోమవారం కుంటతండా వరకు సుమారు మూడు కిలోమీటర్ల రోడ్డు రెండు కోట్ల 25 లక్షల రూపాయలతో ఇటీవల ఎస్టిమేట్ వేయించి వెంటనే మంజూరు తెప్పించిన ఘనత కేవలం మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ దక్కిందన్నారు. మళ్లీ మూడవసారి గెలిపించుకొని మంత్రిగా చూసి బంగారు నియోజకవర్గంగా మార్చు తెచ్చేందుకు మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ అధ్యక్షుడు వార్డు సభ్యుడు బొల్లు మురళి, కారం ప్రశాంత్, కోలా భిక్షం, నాయకులు నోముల వెంకన్న, బొల్లు లింగమూర్తి, అజీమ్ ప్రవీణ్, ఉమేష్, రైతులు పెరుమాళ్లా కృష్ణయ్య నల్లమాస ఏకాంతం, నవీన్, ఎండి మోహిన్, ప్రభాకర్, అనిల్, రమేష్, సర్వం ప్రవీణ్, పరశురాములు గ్రామస్తులు పాల్గొన్నారు

మురుగు నీటి సమస్యను పరిష్కరించాలి

యూత్ కాంగ్రెస్ నిరసన



నవతెలంగాణ-నరసింహులపేట

డోర్నకల్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే రెడ్యానాయక్ దత్తత గ్రామమైన నర్సింహులపేట మండల కేంద్రంలోని ఏడో వార్డులో పై నుంచి వచ్చే బురద, వరద నీరు డ్రైనేజీ ద్వారా పొంగిపోవడంతో ఎంపీడీవో ఆఫీస్ వెనకాల ఉన్న వీధి బురదమయంగా మారిందని సమస్యను పరిష్కరించాలని యూత్ కాంగ్రెస్ నరసింహులపేట పట్టణ అధ్యక్షులు కాస యాకన్న డిమాండ్ చేశారు. గురువారం వీధిలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళలతో కలిసి నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ సందర్భంగా యాకన్న మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా వర్షాకాలంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎన్నిసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించినా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని, దోమల భారిన పడి అనేక అంటూ వ్యాధులు వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు, చిన్నపిల్లలు జారిపడి కాళ్ళు చేతులు విరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు అనేక సార్లు కింద పడ్డారని వారన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే కూడా పట్టించుకోవడంలేదని ఎవరికి వారు నర్సింహులపేట మండల కేంద్రమైన కూడా నర్సింహులపేట గ్రామం పైన సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నేతలు అనిల్ కుమార్ యాదవ్, సాగర్, ఉమేష్మట్ల అనిల్, నిమ్మల శ్రీను, కొంపెల్లి యాకన్న, జానపాటి వెంకటమ్మ, చిన్నబోయిన ఉప్పలమ్మ, సుంకరి ఉపేంద్ర, మంద ధనమ్మ, బినపల్లి సోమక్క తదితరుల పాల్గొన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లండి

హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత సోషల్ మీడియా కోఆర్డినేటర్ల పై ఉందని, అలాగే అధికార పార్టీ అక్రమాలను ఎండగట్టాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరులో నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ల ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గం గత పదేళ్లలో అనుకున్నంత అభివృద్ధి చెందలేదన్నారు. అధికార పార్టీ నాయకులకు ఎవ్వరూ భయపడ వద్దని, ధైర్యంగా పోరాడాలని, మీకు ఏ కష్టం వచ్చిన నేను అండగా ఉంటాను అని కార్యకర్తలకు, నాయకులకు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ధైర్యాన్ని ఇచ్చారు. మేం చేసిన సేవా కార్యక్రమాలను, కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిందిగా పిలుపు నిచ్చారు. సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల వంశీ క్రిష్ణ మాట్లా డుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి అసెంబ్లీ కోఆర్డినేటర్లు నక్క యాక స్వామి, కొండ శ్రీను, మండల, గ్రామ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

కళాకారులు ప్రజలను చైతన్యం చేయాలి : సైదులు

నవతెలంగాణ-మహబూబాబాద్

కళాకారులు ప్రజలను చైతన్యం చేయాలని ప్రజానాట్యమండలి మానుకోట జిల్లా కన్వీనర్ నక్క సైదులు అన్నారు. గురువారం నాడు జిల్లా కేంద్రంలోని పెరుమాళ్ళ జగన్నాధం భవనంలో ప్రజానాట్యమండలి మహాసభ వాడపెల్లి హరిత అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో సైదులు ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజానాట్యమండలి కళాకారుల పాట, ఆట, కలలద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయటంలో ప్రముఖ పాత్ర నిర్వహించాలన్నారు. దోపిడీ వర్గం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను మేల్కొల్పడంలో ముందుండాలని అన్నారు. ఈ మహాసభలో నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా నూనె శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్‌లను, సహాయ కార్యదర్శులుగా ఎస్‌డీ.పర్వీన్, హరిత, ఉపాధ్యక్షులుగా వెంపటి మహేందర్, పుష్ప, కోశాధికారిగా మచ్చ వెంకన్నలను, కమిటీ సభ్యులుగా అచ్చ నగేష్, మాదాసు రమణ, సూర్యపులను ఎన్నుకున్నారు.

దగా (మినీ) డీఎస్సీ కాదు...

మెగా డీఎస్సీని నిర్వహించాలి : పీడీఎస్‌యూ



నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం నిర్వహిస్తున్న డీఎస్సీ ఖాళీలను భర్తీ చేయడానికి కాకుండా రాజకీయ లబ్ధి కోసం నిర్వహించరాదని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సంతోష్ అన్నారు. పీడీఎస్‌యూ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం తొర్రూరులోని ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంతోష్ మాట్లాడుతూ 30 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో 13600 భర్తీ చేయనున్నామని ప్రకటించి 5600 ఖాళీల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం సరికాదన్నారు. రానున్న ఎన్నికలలో లబ్ది పొందే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ తీరు ఉన్నదని దీనిని పీడీఎస్‌యూ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఖాళీలను భర్తీ చేస్తూ విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి అవసరమగు చర్యలను తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని, ఉన్న భవనాలలో రిపేర్లు చేయించాలని ఆయన కోరారు. పెరిగిన ధరల కరుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని విద్యార్థులు డిమాండ్ చేస్తుంటే ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల జీతాలు పెంచుకోవడం సిగ్గుచేటన్నారు. సుమారు 460 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయటంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, ఫలితంగా వేలాదిమంది ఉన్నత సాంకేతిక విద్యను చదువుతున్న విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం భారత రాజ్యాంగ స్ఫూర్తికి, విలువలకు వ్యతిరేకంగా ఉందని ఆరోపించారు. అలాంటి అశాస్త్రీయమైన, మూఢవిశ్వాసాలను పెంపొందించే నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రతీ ఒక్కరు వ్యతిరేకించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఐక్యంగా సమరశీల పోరాటాలు చేయాలని సంతోష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎండి జావిద్, డివిజన్ నాయకులు అఖిల్, ప్రవీణ్, అనిల్, గోపి తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికలలో కాంగ్రెస్‌ని గెలిపించాలి

రాంచందర్ నాయక్



నవతెలంగాణ-గార్ల

రానున్న ఎన్నికలలో అటు దేశంలోను, ఇటు రాష్ట్రంలోను ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి.రాంచందర్ నాయక్ కోరారు. ఏఐసిసి జాతీయ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన జోడో సంకల్ప యాత్ర మొదటి వార్షికోత్సవాన్ని స్థానిక నెహ్రూ సెంటర్‌లో కాంగ్రెస్ అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని మోడి, రాష్ట్రంలో సీఎం కేసీఆర్‌లు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలలో తొక్కి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు అధికార పార్టీ కార్యకర్తలకే అందుతున్నాయని, సామాన్య ప్రజలకు అందని ద్రాక్షగా మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికలలో గద్దెదించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి,యం.రాముగౌడ్,చిలక బాబు, బి.నాగేశ్వరరావు, బి.హతిరాం, యం.వినోద, శారదా, కుమార్ గౌడ్, ప్రసాద్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

జబ్బర్ లేనిలోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-గంగారం

ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క వ్యక్తిగత సహాయకుడు కొట్టెం వెంకట్ జబ్బార్ లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని గంగారం ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు అన్నారు. ఇటీవల ములుగులో జరిగిన రోడ్డు ప్రమాదంలో జబ్బార్ మృతి చెందగా గురువారం ఆయన స్వగ్రామమైన జగ్గన్నపేటలో జరిగిన దశదినకర్మలకు హాజరై నివాళులర్పించారు. వీరి వెంట గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, జెడ్పిటిసి ఈసం రమ సురేష్, వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర పోతయ్య, మండల పార్టీ నాయకులు ధనసరి సారయ్య, రాధారపు కొమురయ్య, ఈసం నరసక్క, మడ గూడెం సర్పంచ్ సుంచ వెంకటలక్ష్మి మహేందర్, అక్క పెల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణుడి వేషధారణలో ఎస్ఎస్ఏ ఉద్యోగి నిరసన



నవతెలంగాణ-పెద్దవంగర

సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని సీఆర్పీలు సంతోష్, నిరంజన్, రంగన్న, రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన ఓ సీఆర్పీ శ్రీకృష్ణుడి వేషధారణలో నిరసన వ్యక్తం చేశాడు. అనంతరం వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా కాంట్రాక్టు వ్యవస్థ ఉండకూడదని నాడు చెప్పిన సీఎం కేసీఆర్ తమ సమస్యల పరిష్కారానికి ఎందుకు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లో తమ డిపార్ట్మెంట్ వారిని ఆయా ప్రభుత్వాలు పర్మినెంట్ చేయగా, తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సుదీర్ఘకాలంగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నామని తమను కేసీఆర్ ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేసి, ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

విష జ్వరాలతో విలవిలాడుతున్న పెద్ద కిష్టాపురం

హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని వేడుకోలు




నవతెలంగాణ-గార్ల

మండలంలోని పెద్ద కిష్టాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పెద్ద కిష్టాపురం, అంజనాపురం, చంద్రగిరి గ్రామాలలో వారం రోజుల నుండి విపరీతమైన విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం జిల్లాలోనే డెంగ్యూ కేసులలో పెద్ద కిష్టాపురం పంచాయతీలో అధిక కేసులు నమోదు కాగా మరల ఆపరిస్థితులు దాపురించే పరిస్థితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికంగాపేదవ్యవసాయ,గిరిజన కూలీలు నివసించే ఈ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా వస్తున్న విష జ్వరాలతో పేద ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయి. స్థానిక పెద్ద కిష్టాపురం గ్రామంలో గల హెల్త్ సబ్ సెంటర్లో బిఏఎంఎస్ స్థాయి డాక్టర్ ఒకరు, నర్సులు ఉన్నప్పటికి పూర్తి స్థాయి పర్యవేక్షణ కొరవడిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టడంలో పంచాయతీ పాలక వర్గం నిర్లక్ష్యం వహిస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలో జ్వరాలు వస్తున్నాయని వైద్య అధికారులు ఈ నెల 4వ తేదీన హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయగా 8 మంది జ్వరపీడితుల నుండి రక్త నమూనాలు సేకరించి మందులను పంపిణీ చేసినప్పటికీ జ్వర పిడితులు ఇంటికి ఒకరు, ఇద్దరు చొప్పున ఉన్నారని తక్షణమే వైద్య అధికారులు స్పందించి హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని, పంచాయితీ అధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టాలని గిరిజన గ్రామ పంచాయతీ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ముల్కనూరు పిహెచ్‌సి వైద్య అధికారి అవినాష్ ను వివరణ కోరగా ఈ నెల 4న గ్రామంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి వైద్యం అందించడం జరిగిందని, గ్రామస్తుల కోరక మేరకు నేడు హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి నుండి రక్త నమూనాలు సేకరించి వైద్యం అందిస్తామని తెలిపారు.

హుస్సేన్ నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్ర

నవతెలంగాణ-గూడూరు

పల్లె పల్లెకు బిజెపి ఇంటింటికి హుస్సేన్ నాయక్ ప్రజా ఆశీర్వాద యాత్ర 4వ రోజు గురువారం గూడూరు మండలంలోని లక్ష్మణ్ తండా,చేరువుకొమ్ము తండా, కారంపొడి తండా, చిన్న ఎల్లాపురం, ఆము తండ, కొత్తపల్లి, కోమటిపల్లి తండా, భూపతి పేట ఆదివారం పేట తండా, రెడ్డిపల్లి,సీతానగరం, ఎర్రగుంట తండా కొమలవంచ గ్రామాలలో పాదయాత్ర కొనసాగింది. హుస్సేన్‌నాయక్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రజలు ఇండ్లు లేక వర్ష కాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బీఆర్ఎస్ నాయకులు స్వార్ధ రాజకీయాల కోసం గిరిజనుల ఓటు బ్యాంకును ఉపయోగించుకుంటునారని, పూటకో హామీలతో అమాయక గిరిజన ప్రజలను మోసం చేస్తున్నారని మండి పడ్డారు. ఈ ప్రజా దీవెన యాత్ర కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాంచందర్ రావు, మండల అధ్యక్షుడు మోతీలాల్, స్థానిక నాయకులు జాటోతు హంజ్య, లావుడ్య బాలు, మోహన్, దేవేందర్ రాథోడ్ సురేష్, నాగరాజు, వీరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడి సురేందర్, జిల్లా సీనియర్ నాయకులు శ్రీశైలం, మెరుగు మల్లయ్య గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు, చంద్రశేకర్‌రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రాసమల్ల వెంకన్న, బీజేవైఎం మండలాధ్యక్షుడు రాజు, సురేందర్, వాంకుడోత్ శ్రీను, యాకయ్య, పడాల నాగరాజు, మూల తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పరామర్శ

నవతెలంగాణ-నరసింహులపేట

మండలంలోని జగ్గుతండా గ్రామ పంచాయతీ పరిధికి చెందిన అజ్మీరా హరి సింగ్ అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృత దేహానికి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ గురువారం నివాళులు అర్పించారు. వారితో పాటు గ్రామ సర్పంచ్ హెలీ నాయక్, ఎంపీటీసీ నాయకి లింగ్యా, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలం ఎంపీటీసీ కత్తి స్వామి మామ అయోధ్యపురం గ్రామంలోని భాషికాల రాములు అనారోగ్యంతో మరణించగా దినకర్మలలో పాల్గొని ఆర్థిక సహాయంగా 8000రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ ముఖ్య నాయకులు బుడిగే సతీష్, సమ్మెట శ్రీనివాస్, బత్తుల రామన్న, సర్పంచ్ పూనేం యాకయ్య, బొల్లి సారయ్య, జున్నుర వెంకన్న, పస్తం శంకర్, సోమ్లా, ఉపసర్పంచ్ బాలు నాయక్, మోహన్, కారింగుల శ్రీనివాస్, ఈసం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి : ప్రభాకర్ గౌడ్

నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీతోనే భారతదేశం సమగ్ర అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ర్యాలీగా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జోడయాత్ర ముగింపు సందర్భంగా స్థానిక విశ్రాంతిభవనంలో సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడోయాత్రలో వివిధ జిల్లాలలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ దేశ అభివృద్ధి ఏంటి అని ఎలా చేస్తే ప్రజల అభివృద్ధి చెందుతున్నారని మేధావులను కలుపుకొని పోయి దేశ భవిష్యత్తు కోసం పాదయాత్ర నిర్వహించారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి ఉంది తప్ప మోడీ చేసిన అభివృద్ధి లేదన్నారు. మోడీ భారత దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నాడని అది సరైనది కాదన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు పూర్ణచందర్, మైనార్టీ మండల అధ్యక్షుడు మౌలానా, నాయకులు నవీన్ రెడ్డి, వర్రె అశోక్,ఈసంపల్లి వెంకన్న, హెచ్ మల్లేష్, కిషన్, నరేష్, సట్ల యాగన్న, గడ్డం అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించాలి : సీపీఎం ధర్నా



నవతెలంగాణ-ములుగు

ప్రజా సమస్యల పరిష్కరించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అ మ్జద్ పాషాతో కలిసి ములుగు తహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి పాషా పాల్గొని మాట్లాడుతూ ములుగు మండలంలోని ప్రజా సమస్యలు ఆయన అటవీ భూములకు పంట భూముల పట్టాలు ఇవ్వాలని, రైతులందరికీ రుణమాఫీ ఇవ్వాలని, ముగ్గుల వాగు పైన ఆనకట్ట నిర్మించి ఏజెన్సీ, మండలంలోని రైతులు అందరికీ సాగునీరు ఇవ్వాలని, అర్హులైన పేదలకు ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని, అధిక ధరలను పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్య వసర ధరలు తగ్గించాలని, పహాణి నకల్ ఆధారంగా బ్యాంకులు పంట రుణాలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రత్నం రాజేందర్, గఫూర్ పాషా, రత్నం ప్రవీణ్, ఎం.పెద్ద రాజయ్య, రమేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లి మండలం ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు

4 గ్రామపంచాయతీల సర్పంచుల వెల్లడి



నవతెలంగాణ-ములుగు

మల్లంపల్లి మండలం ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని 4 గ్రామపంచాయతీల సర్పంచులు వెల్లడించారు. మల్లంపల్లి మండల సాధన జెఏసి కార్యాచరణలో భాగంగా మల్లంపల్లి మండల పరిధిలోని (గ్రామపంచాయతీలకు) గ్రామాలకు వెళ్లి అక్కడి సర్పంచులను, నాయకులను, రైతులను కలిసి గురువారం చర్చించారు. దేవనగర్, ముద్దునూర్ తండా, కొడిశలకుంట, భూపాలనగర్, గ్రామాల్లోని సర్పంచ్‌లు, నాయకులు మల్లంపల్లి జేఏసీ కార్యక్రమాలకు వారి పూర్తి మద్దతును ప్రకటిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లంపల్లి మండలం అయితేనే వారి గ్రామాలు అభివృద్ధికి నోచుకుంటాయని, విద్య వైద్య సేవలు చుట్టుపక్కల పల్లెలకు తండాలకు అందుతాయని అన్నారు.ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన మల్లంపల్లి మండలాన్ని ఇప్పటివరకు ప్రభుత్వం విస్మరించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మల్లంపల్లి జేఏసీ నాయకులందరికీ ఉద్యమాభివందనాలు తెలిపారు.

వైద్యులు అందుబాటులో ఉండాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మంగపేట, ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండి తమ సేవలు అందించాలని డిఎంహెచోఓ డాక్టర్ అప్పయ్య అన్నారు. గురువారం మండలానికి వచ్చిన ఆయన చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో నీటి నిలువ, పిచ్చి మొక్కలు పెరిగి దోమలు వృద్ధి చెంది జ్వరాలకు కారణమయ్యే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బందిని ఈ సందర్భంగా అప్రమత్తం చేసినట్లు డీఎంహెచ్ఓ అప్పయ్య తెలిపారు. చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రమణక్కపేట గ్రామంలో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యమున ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య సందర్శించారు. వైరల్ ఫీవర్ ఎట్లా వస్తుంది, రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై వైద్య శిబిరంకు వచ్చిన ప్రజలకు అవగాహన కల్పించారు. బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాజుపేట గ్రామంలో బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కారం నిఖిల్ ఆధ్వర్యంలో చేపట్టిన హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వేను డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య పరిశీలించారు. చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి గురువారం విధులకు హాజరుకాని ఇద్దరుకి మెమోలు ఇవ్వడం జరుగుతుందని డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య తెలిపారు. మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పేషంట్లకు వైద్యం అందిస్తున్న తీరును గమనించారు. బాధతో వచ్చే ప్రతి వ్యక్తికి ఉపశమనం కలిగించేటట్లు వైద్య సిబ్బంది నడుచుకోవాలని సూచించారు. ఒకే గ్రామంలో ఐదు నుండి 10 ఫీవర్ కేసులు ఉంటే ఆ గ్రామంలో మెడికల్ ఆఫీసర్ తగు చర్యలు చేపట్టాలని డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఆదేశించారు. వైద్య సిబ్బందికి సంబంధించిన అటెండెన్స్ రిజిష్టరును పరిశీలించగా ఒకరిద్దరు లీవులో ఉండగా మరో ముగ్గురు సెలవు పెట్టకుండా గైర్హాజరు అయ్యారని తేలడంతో ఆ ముగ్గురికి మెమోలు జారీ చేయడం జరుగుతుందని డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య తెలిపారు. గురువారం సెలవు అయినందున మెమోతో సరిపెట్టడం జరుగుతుందన, ఇకముందు ఇలాంటివి ఏమైనా జరిగితే తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ నిఖిల్ కుమార్, డాక్టర్ యమున,డాక్టర్ స్వప్నిత సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ మాల మహానాడు

నవతెలంగాణ-మంగపేట

గతంలో చుంచుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి ప్రస్తుతం బోరు నర్సాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న విద్యావతిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధికారి ప్రతినిధి బోడ శ్రీను డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో బోడ శ్రీను మాట్లాడుతూ చుంచుపల్లి గ్రామంలో 2022 జనవరి నుండి 2023 జూలై వరకు నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డ పంచాయతీ కార్యదర్శి విద్యావతిపై తగిన చర్యలు తీసుకోవాలని మండల ఉన్నతాధికారులకు దరఖాస్తు ఇచ్చినా ఏ మాత్రం ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని 2023 జూలై 21న ఎంపీఓకు ఫిర్యాదు చేయడంతో 2023 జూలై 25న చుంచుపల్లిలో గ్రామ సభ పెట్టి లెక్కలు చెబుతామని మండల ప్రత్యేక అధికారి తుల రవికి విద్యావతి చెప్పడం జరిగిందని బోడ శ్రీను తెలిపారు. అయినా ఇప్పటి వరకు లెక్కలు చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పంచాయతీ కార్యదర్శి విద్యావతి మొహం చాటేస్తుందని బోడ శ్రీను ఆరోపించారు. మండల అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా తనకేమీ కాదనే రీతిలో నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి విద్యావతిపై జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని బోడ శ్రీను కోరారు.

డెంగ్యూతో వ్యక్తి మృతి - పట్టించుకోని వైద్యాధికారులు



నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన బాడిశ నర్సింగరావు (35)గత ఐదు రోజులుగా తీవ్ర తలనొప్పి జ్వరంతో బాధపడుతూ ఉండి గ్రామంలో టాబ్లెట్లు వేసుకొని వాటికి కూడా ఫలితం లేకపోవడంతో గత రెండు రోజుల క్రితం ప్రభుత్వ ములుగు ఏరియా హాస్పిటల్ వెళ్లి అడ్మిట్ అయ్యాడు. ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం చేస్తుండడంతో అక్కడినుండి ప్రైవేటుకు హాస్పిటల్కు పోదామని ఏటూర్ నాగారం తీసుకొచ్చారు. అక్కడ విషమించిందని వైద్యులు, ఎంజీఎంకు రిఫర్ చేశారు. అక్కడ పరిస్థితి తీవ్రంగా ఉందని వైద్యులు తెలిపారు. బ్రతుకుతాడని ఆశతో వరంగల్ ప్రైవేట్ హాస్పిటల్లో కూడా ఆశ్రయించారు. అప్పటికే మృతి చెందాడని ప్రైవేటు వైద్యులు తెలపడంతో, బోరున వినిపించుకుంటూ మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చారు. అతనికి (మృతునికి)భార్య జ్యోతి, జోస్, ప్రణయ్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. గ్రామాల్లో ఈ సీజన్లో దోమలు విపరీతంగా విజృంభిస్తున్న, ఈ సీజన్లో చేయవలసిన దోమల మందు పిచికారి చేయకపోవడంతో దోమలు బాగా వ్యాప్తి చెంది మలేరియా, డెంగు లాంటి సీజనల్ వ్యాధులతో ప్రజలు తీవ్రంగా అనారోగ్యం పాలవుతున్నారని, వివిధ గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత వైద్యాధికారులు ఏజెన్సీలోని ప్రతి ఇంటిలో దోమల మందు పిచికారి చేసి పారిశుధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టితో, వైద్య క్యాంపులు నిర్వహించాలని ఏజెన్సీ వాసులు కోరుకుంటున్నారు. గ్రామాల్లో నిర్లక్ష్యం చేస్తున్న వైద్యాధికారులపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి అశ్రద్ధ వహిస్తున్న అధికారులపై, వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు అంటున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రముత్తంగా ఉండాలి

వర్షాకాల ఈ సీజన్లో, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ వైద్యుడు రమేష్ అన్నారు. గురువారం మండలంలోని కామారం గుత్తి కోయగూడెం, చింతలమోరి గుత్తి కోయగూడెంలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 76 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రక్తహీనత న్యూట్రిషన్ వర్షాకాలంలో వచ్చు వ్యాధులు పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు, పరిసరాలు పరిశుభ్రత పాటించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని వాడాలని సూచించారు. కార్యక్రమంలో జిఎన్ఎమ్ లక్ష్మి, వైద్య సిబ్బంది, ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జోడో విజయోత్సవ ర్యాలీ : అశోక్



నవతెలంగాణ-ములుగు

కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నేటితో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గురువారం జిల్లా కేంద్రంలో జోడో విజయో త్సవ ర్యాలీని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మాట్లాడుతూ తొలి విడత భారత్ జోడో యాత్రను గతేడాది సెప్టెంబర్ 7న ప్రారంభించిన రాహుల్ గాంధీ కన్యా కుమారి నుంచి కశ్మీర్ వరకు 4 వేలకు పైగా కిలోమీటర్లు పాదయాత్ర చేశారన్నారు. ఈ యాత్రలో రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు, కష్టాలను తెలుసుకున్నారనీ,ప్రజల్లో ఒకడిగా ప్రజల కోసం ఒక్కడుగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు తాను అండగా ఉన్నానంటూ రాహుల్ ప్రజ లకు భరోసాను కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కుచన రవళి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండీ అయుబ్ ఖాన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి, ఇర్స వడ్ల వెంకన్నతో పాటు మండల అధ్యక్షులు అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ, ఎంపీపీ సర్పంచులు, ఎంపీటీసీ,సహకార సంఘం చైర్మన్‌లు మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలి







నవతెలంగాణ-గోవిందరావుపేట

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు ప్రజాస్వామికవాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని సిపిఐ (ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పసరలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు ప్రధానంగా దేశంలో నిత్యవసర వస్తువులధరలు పెరిగి సామాన్యుడు బతకలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రధానంగా ఉపాధి హామీ నిధులు తగ్గించి పేద ప్రజలు చేసే పనులు పనులు కోల్పోయారని రెండు కోట్ల ఉద్యోగాలు సంవత్సరానికి ఇస్తామని హామీ ఇచ్చి ఉన్న ఉద్యోగాలు తొలగించారని సంస్కరణలు వేగంగా తీసుకొస్తూ ప్రజా సంపదతో నిర్మించిన పబ్లిక్ రంగ ఆస్తులను కార్పొరేట్ శక్తులకు ఆధానీ,అంబానికి దోచిపెడుతుందని ఈ నాలుగున్నర ఏళ్లలో 11 లక్షల కోట్లు రాయితీలు కార్పొరేట్ శక్తులకు ఇచ్చారని పేర్కొన్నారు దేశాభివృద్ధి అంటే కార్పొరేట్ అభివృద్ధి అని అనే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలందరూ దీనిని వ్యతిరేకించాలని అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని గృహలక్ష్మి పథకం అర్హులైన వారందరికీ వర్తింపజేయాలని తునికాకు బోనసు వాస్తవంగా తురికాకు కోసిన వారికి కాకుండా కలేదారు బంధువుల ఖాతాలలో డబ్బులు జమవుతున్నాయని పసరలో కూడా తునికాకు బోనసు అందరికీ రాలేదని అర్హులైన అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్, మండల కమిటీ సభ్యులు అంబాల మురళి, సిపిఎం సీనియర్ నాయకులు అంబాల పోశాలు, సంజీవ బుజ్జి బాబు, యానాల ధర్మారెడ్డి, పల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు.

గణపురం : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. కేంద్రంలో సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు నిరసన నిరసన తెలిపినట్లు సిపిఎం మండల కార్యదర్శి చెన్నూరు రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాల కాలంలో పేదల నడ్డి విరిచిందన్నారు. అధిక ధరలు పెరగడం నిరుద్యోగం పెరగడం ఉపాధి లేకపోవడం కార్మికుల నాలుగు లేబర్ కోడ్స్ తీసుకు రావడం పెద్ద నోట్ల రద్దు చేయడం జీరో అకౌంట్ తీసివేయడం బడా కార్పొరేట్లకు రాయితీలు ఇవ్వడం పెట్టుబడిదారులకు ఊడిగం చేసి పేదలకు అన్యాయం చేశారన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్నది సిపిఎం పార్టీ ఒక్కటేనన్నారు. పెరిగిన నిత్యవసర ధరలను తగ్గించాలని చదువుకున్న పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ప్రీతి, మామిడి సదయ్య. కర్క రాజమౌళి, ఎం మల్లేష్. ఆకుల రవి, బొల్లం బిక్షపతి. జన్నే రాధక్క, జేరు పోతుల అమత పాల్గొన్నారు.

కాటారం : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రజలకు సిపిఎం మండల కార్యదర్శి అత్కూరి శ్రీకాంత్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక ధరలు అరికట్టాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలిని, ఉపాధి కల్పన చేపట్టాలని పేర్కొన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పెట్రోలు,డీజిల్ గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయింది తెలిపారు. మోడీ కేవలం కార్పొరేట్ శక్తులకు మాత్రమే ఊడిగం చేస్తున్నారని, రైతు వ్యతిరేక కార్పొరేటు చట్టాలు తెచ్చి రైతులకు వ్యతిరేకంగా చేశారని. మోడీ పాలనలో పేదల మీద భారాలు పెద్దలకు రాయితీలు తప్ప మరేమీ లేదు దళితులు గిరిజనులు, మైనార్టీలనే టార్గెట్గా చేసి వారి హక్కులను కాల రాస్తున్నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నెరవేర్చలేదని. జీరో అకౌంట్ హోల్డర్లకు 15 లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క పైసా కూడా వేయక అన్యాయం చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి విభజన టైం లో ఇచ్చినటువంటి హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హోదా,బయ్యారంలో ఉక్కు, ములుగులో గిరిజన యూనివర్సిటీ, నిజాంబాద్‌లో పసుపు బోర్డు ఏ ఒక్కదే కూడా అమలు చేయలేదు. మోడీ అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని మండల కార్యదర్శి శ్రీకాంత్ కార్యకర్తలకు పిలుపునిచ్చాడు. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో చిన్నాభిన్నం చేస్తున్నాడు, ఇండియా పేరును తొలగించి భారత్ అని అనటం ప్రజాస్వామ్యం మీదా అన్నారు. సనాతన ధర్మంఉండాలని మోడీ ఆర్ఎస్ఎస్ కోరుకుంటుందని, ఈ విధానాల్ని నిరసించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇసునం మహేందర్, సకినాల పున్నం, ముక్కెర శ్రీలత, ఆడి మల్లేశ్వరి, ఆకుల సరిత, గజ్జల స్వరూప సరిత, రమేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మండల తాసిల్దార్ సుమన్‌కు వినతి పత్రాన్ని అందజేసిన సిపిఎం మండల నాయకులు భూక్య నవీన్ గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మండల కమిటీ ఆధ్వర్యంలో అధిక ధరలు నిరుద్యోగం ఉపాధి సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు భూక్య నవీన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అధికారంలోకి రాకముందు బిజెపి ప్రభుత్వం పలు వాగ్దానాలు చేసి అధికారాన్ని దక్కించుకున్న తరువాత ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ కార్పొరేట్ శక్తులకు వంత పాడుతున్న మోడీ ప్రభుత్వానికి ప్రజలు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. పెట్రోలు,డీజిల్ గ్యాస్,కిరోసిన్, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచాడు. పేదలు వాడే రైలు చార్జీలు పెంచాడు పెద్దలు వాడే విమానం చార్జీలు పెంచలేదు. మోడీ కేవలం కార్పొరేట్ శక్తులకు మాత్రమే ఊడిగం చేస్తున్నాడు, అంబానీ, ఆదాని, ముఖేష్ లాంటి పెద్దలకు దేశ సంపదను దోచిపెడుతూ పేద మధ్యతరగతి ప్రజలను అధిక ధరలతో నడ్డి పిలుస్తున్నారని దుయ్యబట్టారు. కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాడు కార్మిక వర్గానికి నష్టం చేశాడు. మూడు రైతు వ్యతిరేక కార్పొరేటు చట్టాలు తెచ్చి రైతులకు వ్యతిరేకంగా చేశాడు.విధితో సంస్కరణ పేరుతో ప్రజల మీద కరెంటు బారాల ఎయ్యాలని ప్రయత్నం చేస్తా ఉన్నాడు. మోడీ పాలనలో పేదల మీద భారాలు పెద్దలకు రాయితీలు తప్ప మరేమీ లేదు దళితులు గిరిజనులు, మైనార్టీలనే టార్గెట్గా చేసి వారి హక్కులను కాల రాస్తున్నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పార్టీ మండల ఒకే నవీన్ ప్రజలకు పిలుపు నిచ్చాడు. ఒకే దేశం ఒకే ఎన్నికపేరుతో దేశాన్ని చిన్నాభిన్నం చేస్తుచేస్తున్న మోడీ ప్రభుత్వానికి ఎలా ఆడున్న రోజుల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో గంట రజిత, అజిమేర సునీత,పుష్పలత, కనుకుంట్ల రాణి,భూక్యా రాణి,మెడి మొగిలి పాల్గొనడం జరిగింది.



సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

కలెక్టర్ కార్యాలయం ముందు ఉట్టి కొట్టి నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఆ సంఘం నాయకులు కోరారు. గురువారం విద్యాశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష గురువారం కొనసాగింది. ఈసందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్ సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్సీ కవితల చిత్రపటాలకు పూలాభిషేకం నిర్వహించారు. క్రిష్టాష్టమి సందర్భంగా దీక్షా శిభిరం వద్ద ఉట్టి కొడుతూ తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పిజిహెచ్ఎం సంగం జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి మరియు జనరల్ సెక్రటరీ చిలువేరు సురేందర్, పీఆర్టియు టిఎస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కుసుమ కష్ణప్రసాద్, అమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగుల అరవింద్ సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా కాంట్రాక్ట్ పద్ధతిని రద్దు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. విద్యాశాఖలో కీలకంగా విధులు నిర్వహిస్తున్న టిఎస్ ఎస్ కంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జాక్ జిల్లా అధ్యక్షురాలు గోళ్ళ విజయ వసంతలక్ష్మి, ప్రధాన కార్యదర్శి తోకల వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ చాంద్ పాషా, కార్యవర్గ సభ్యులు సుదర్శన్, చంద్రకళ, సంపత్, నాగరాజు, కుమార్, కనకలక్ష్మి, రజిత, భాగ్యలక్ష్మి, షహనాజ్ భేగం, నరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కారం చేసుకోవాలి : జడ్జి రామచంద్రరావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సెప్టెంబర్ 9 రోజున జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. రామచంద్ర రావు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి పి. నారాయణ బాబు ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు జిల్లా పోలీసు అధికారులతో గురువారం వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి వివిధ సూచనలు చేశారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పి. నారాయణ బాబు ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన న్యాయ అవగాహ న కార్యక్రమాలు నిర్వహించామని జడ్జి తెలిపారు. శనివారం రజగబోయే జా తీయ లోక్ అదాలత్‌లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం చేయాలని అందుకోసం పో లీసు అధికారులు తమవంతుగా కృషి చేయాలన్నారు.

జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్ట్ ప్రాంగణాల్లో ప్రీ లిటిగేషన్స్, ఎలెక్ట్రిసిటీ, మోటార్ ఆక్సిడెం ట్ కేసులు, ఇన్సూరెన్స్, కంపౌండింగ్ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మె యింటనెన్స్ కేసులు, ఫ్యామిలీ డిస్ప్యూట్, బ్యాంకు లోన్ తగాదాలు, రాజీ పడ దగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ఎక్సైజ్ కంపౌండబుల్ కేసులు పరిష్కరించబడతాయని కావున ప్రజలు, న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఆర్టీసీ కార్పొరేషన్, చిట్ ఫండ్ కంపెనీల వారు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, డిసాస్టర్ మానేజ్మెంట్ సంబంధించిన కేసులు ప్రతీరోజు పరిష్కరించబడతాయన్నారు. ఈ వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్‌లో భూపాలపల్లి డిఎస్పీ రాములు, భూపాలపల్లి సీఐలు, ఎస్సైలు, కాటా రం డివిజన్ సీఐ, ఎస్సైలు, కోర్టు సూపరింటెండెంట్ సదానందం, న్యాయసే వాధికార సంస్థ సూపరింటెండెంట్ సురేందర్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలి : డివైఎఫ్ఐ

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి జిల్లాలో మెడికల్ షాపుల దందా ధనార్జన ధ్యేయంగా పేద ప్రజల అమాయకత్వాన్ని అలుసుగా చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు రాజు పేర్కొన్నారు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హతల లేకపోయినా మెడికల్ షాపులు నడిపిస్తూ నేబిలైజర్లు అవసరమైతే బ్లడ్ టెస్ట్లు ఇతరత్రా టెస్టులను చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు అనుభవం లేకపోయినా పేద ప్రజల అమాయకత్వాన్ని ధనార్చనగా మార్చుకోవడానికి కొన్ని మెడికల్ షాపులు అక్రమంగా సంపాదించుకుంటున్నారన్నారు అడిగే వారు లేకపోవడంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని దీనికి డ్రగ్ ఇన్స్పెక్టర్ పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలని అన్నారు భవిష్యత్తులో పేద ప్రజలు నష్టపోతే డ్రగ్ ఇన్స్పెక్టర్, వైద్యశాఖ బాధ్యతారాహిత్యం అవుతుందన్నారు. పూర్తిస్థాయి పర్యవేక్షణ సమగ్ర విచారణ లేకపోవడం వల్లనే మెడికల్ షాపులు ఈ విధమైన దోపిడీకి పాల్పడుతున్నారన్నారు ఈ జిల్లాలో అసలు డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉన్నాడా లేడా సందేహాలు కలుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో డివైఎఫ్ఐగా డిఎంఎం హెచ్ఓకు విన్నవించామని ఎటువంటి విచారణ గాని చర్యలు గాని లేవని అసలు వాటిపై పట్టింపే లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు మెడికల్ షాపుల పైన పూర్తిస్థాయి లో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని : డీఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈ నెలలో జరిగే గణేష్ ఉత్సవాలు, మీలాద్ నబీ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని భూపాలపల్లి డిఎస్పి ఏ రాములు సూచించారు. గురువారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రాబోయే గణేష్ ఉత్సవాలు అలాగే మిలాన్ నబి ఉత్సవాలు శాంతియుతంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించుకొని పూర్తి సామరస్య పూర్వకంగా మెదలాలని సూచించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి సిఐ రామ్ నర్సింహారెడ్డి,లతోపాటు భూపాలపల్లి పట్టణంలోని హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సంఘాలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ బోనస్ చెల్లిస్తాం

డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

తునికాకు బోనస్ అర్హులకు చెల్లించేందుకు కసరత్తు మొదలు అయిందని డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తెలిపారు. గురువారం అటవీశాఖ కార్యాలయంలో డిఎఫ్ఓ విలేకరులతో మాట్లాడారు. కొన్ని రోజులుగా మండలాల్లో కొంతమంది ఖాతాల్లో లక్షల్లో డబ్బులు పడుతున్నట్లు తెలిసిందన్నారు. అయితే 2015 సంవత్సరం నుండి తునికాకు బోనస్ కూలీలకు చెల్లింపులు కాలేదన్నారు. అయితే తునికాకు కూలీలకు బోనస్ చెల్లింపుల కోసం ఇటీవల ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోనస్ చెల్లించేందుకు కసరత్తు మొదలుపెట్టింది. అయితే కొంతమంది కళ్ళేదారులు వారికి అనుకూలంగా ఉన్న వారి పేర్లను, వారి ఖాతాలను కార్పొరేషన్కు పంపించడంతో ఇట్టి తప్పులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే ఎవరేవరి ఖాతాల్లో ఎంత డబ్బు జమైందో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. అనర్హుల అకౌంట్లో నుండి డబ్బులు తీసి అర్హులకు చెల్లిస్తామన్నారు. ఒకవేళ డబ్బులు వారు ఇవ్వనట్లయితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీని కారణమైన కళ్లేదారులపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జబ్బార్ మరణం నాకు, కాంగ్రెస్‌కి తీరని లోటు

కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు

జబ్బార్ మరణం నాకు, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని,జబ్బార్ కుటుంబానికి అండగా ఉంటామనికాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు మండలం జగ్గన్న పేట గ్రామానికి చెందిన ఎమ్మెల్యే సీతక్క వ్యక్తిగత సహాయకుడు కొట్టెం వెంకట్ నారాయణ (జబ్బార్) ఇటీవలే బైక్ ప్రమాదంలో మరణించగా దశ దిన కర్మకు హాజరై కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత,ఎమ్మెల్యే సీతక్క వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 10 ఏండ్లుగా నాకు వెన్నంటి ఉండి నా వ్యక్తి గత సహాయకుడిగా పని చేసి అకాల మరణం చెందిన వెంకట్ నారాయణ (జబ్బార్) నాకు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని జబ్బార్ కుటుంబానికి అండగా ఉంటామని వారి అకాల మరణానికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూన్నట్లుజబ్బార్ కూతురి పేరు మీద ఫిక్స్ డిపాజిట్ 5 లక్షలతో పాటు వారి కూతురికి చదువు కునేందుకు మొత్తం కర్చు నేనే బారిస్తనాని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో పాటు కాంగ్రెస్ అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు ఎంపీటీసీలు సహకార సంఘం చైర్మన్‌లు కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజక వర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

13న డబుల్ బెడ్ రూమ్‌ల ఇండ్ల ముందు ధర్నా

ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్



నవతెలంగాణ-ములుగు

ఈనెల 13న డబుల్ బెడ్ రూమ్ ల ఇండ్ల ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ తెలిపారు.అర్హులకు డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూములు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ములుగు జిల్లా కేంద్రంలో ములుగు పట్టణంలోని నిరుపేదలు అత్యవసర సమావేశం రత్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలో అర్హులకు డబుల్ బెడ్ రూములు వెంటనే ఇవ్వాలని, అర్హుల జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 13 న బుధవారం డబుల్ బెడ్ రూమ్‌లో ఇండ్ల ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు. ములుగు పట్టణంలోని నిరుపేదలు తప్పక హాజరు కావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెలలోపే అర్హుల డబుల్ బెడ్ రూమ్లో జాబితా సిద్ధం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో ఎన్నికలలో రాజకీయ నాయకులను అడ్డుకుంటామని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటివరకు ములుగు పట్టణంలో పూర్తిగా 35 ఇండ్లు పూర్తి అయినాయని వాటిని వెంటనే అర్హులకు ఇవ్వాలనీ అర్హుల జాబితా సిద్ధం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 13న జరిగే బుధవారం రోజున జరిగే మహాధర్నాకు పెద్ద ఎత్తున ములుగు పట్టణ నిరుపేదలు తరలిరావాలని ముంజల బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా నాయకురాలు గద్దల లక్ష్మి, మున్ని, ఝాన్సీ, సరోజన, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సంస్కృతి సాంప్రదాయలకు ప్రతీక తీజ్



నవతెలంగాణ-ములుగు

గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు తీజ్ ఉత్సవం ప్రతీకగా నిలుస్తుందని మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు.గురువారం గోవిందరావు పేట మండలం బాలాజీ నగర్ గ్రామంలో తీజ్ ఉత్సవాలలో తస్లీమా పాల్గొన్నారు.గిరిజన సంప్రదాయ పద్ధతిలో మొలకెత్తిన నారు తలపైన పెట్టుకొని వారితో కలిసి నృత్యం చేశారు.అనంతరం తస్లీమా మాట్లాడుతూ గిరిజనులు నియమ, నిష్ఠలతో ఉండి ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగ తీజ్ ఉత్సవాలు వారి సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తాయని తస్లీమా అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దారవత్ గాంగు పూర్ణ,పడియా రాజు,ధారవత్ ఉష, భూక్యా మీటు,సారయ్య, బాలునాయక్,స్వామి నాయక్,చంద్రకాంత్, పాల్గొన్నారు.

గోవిందరావుపేట : గిరిజనుల సంస్కృతి సంప్రదాయలకు ప్రతీక తీజ్ పండుగ అని ములుగు జడ్పీ చైర్ పర్సన్ బడే నాగ జ్యోతి అన్నారు. గురువారం మండలంలోని బాలాజీ నగర్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గాంధీ ఆధ్వర్యంలో జరిగిన తీజ్ వేడుకలకు ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు సురపనేని సాయి బాబుతో కలసి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ బడే నాగజ్యోతి హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ గిరిజన యువతులు చక్కటి వేషాధారణతో సాంప్రదాయ నృత్యాలతో అలంకరించారు 9 రోజులపాటు భక్తిశ్రద్ధలతో గోధుమ మొలకలను పెంచి సాంప్రదాయబద్ధంగా దేవతలకు సమర్పించి నిమజ్జనం చేస్తారనీ ప్రపంచంలోనే ఏ తెగకు లేని ప్రత్యేకతలు బంజారా తెగకు ఉన్నాయి అన్నారు.వారి భాష, వేషాధారణ,సంస్కృతి, సాంప్రదాయాలు,మరియు ఆచార వ్యవహారాలు చాలా ప్రత్యేకంగా ఉంటాయని,తీజ్ పండుగను బంజారలు పవిత్రమైన భక్తిశ్రద్ధలతో 9రోజుకు జరుపుకోవడం గొప్ప విషయమని, తీజ్ పండుగను 100 సంవత్సరాల క్రితం ఏ ఆచారాల ప్రకారం పూర్వపు పండుగను చేశారో ఈరోజుల్లో కూడా అదే ఆచారాలను బంజారులు పాటిస్తున్నారన్నారన్నారు.వేడుకలకు హాజరైన బాలాజీ నగర్, ప్రజలు బడే నాగజ్యోతిని తండా ప్రజలు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి లకావత్ నర్సింహ నాయక్,సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి,బాబర్ బంజారా సోదరులు, యువతి యువకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యార్థులకు విస్తృత ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-కాజీపేట



ఫార్మసీ విద్యార్థులకు విస్తతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని నేతాజీ ఫార్మసీ కళాశాల డైరెక్టర్ రాకేష్ రెడ్డి అన్నారు. కాజీపేట మండలం సోమిడి శివారులోని నేతాజీ ఫార్మసీ కళాశాల శుక్రవారం ఉద్యోగ మేళ నిర్వహిస్తుండగా గురువారం కళాశాల డైరెక్టర్ రాకేష్ రెడ్డి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కళాశాల నందు క్యాంపస్ ప్లేస్మెంట్ ఉద్యోగ మేళ నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ ఫార్మసిటికల్ ఇండస్ట్రీ ఎంఎస్ఎన్ లేబరేటరీస్ ప్రైవేట్ కంపెనీ సుమారు 200 మందికి జూనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ గా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. 2020కి ముందు బీఫార్మసీ, బిఎస్సి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి బాబురావు, ప్లేస్మెంట్సెల్ ఇన్చార్జ్ శ్రీకాంత్, మహమ్మద్ రవూఫ్, అధ్యాపకులు పావని, భార్గవి లత, సుస్మిత, సునీల్, అనిల్ కుమార్, రవళి, పల్లవి, శ్వేతా, అర్చన, రచన, శశాంక పాల్గొన్నారు.

కమలాపూర్ పేపర్ లీకేజీ బాధిత విద్యార్థికి హైకోర్టులో ఊరట

నవతెలంగాణ-డెస్క్



మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన డి.హరీష్ అనే విద్యార్థి పదవ తరగతి పరీక్షలో పేపర్ లీకేజీకి బాధ్యుడని ఆనాడు డిఈఓ డిబార్ చేశాడు. మిగతా పరీక్షలు రాసిన ఫలితాలను వెలువరించకుండా ఓల్డ్‌లో పెట్టారు విషయాన్ని తెలుసుకున్న పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఇనుగాల వెంకట్రాంరెడ్డి పోద్బలంతో హరీష్ కు అండగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్ హైకోర్టును ఆశ్రయించగా డిబార్ ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేస్తూ పరీక్ష ఫలితాలను ప్రకటించాలని విద్యాశాఖ వారిని ఆదేశించినది.

నిత్యావసర సరుకుల ధరలకు హద్దులులేవు : సీపీఎం





నవతెలంగాణ-హన్మకొండ

దేశంలో రోజురోజుకీ నిత్యావసర సరుకుల ధరలు హద్దు అదుపు లేకుండా పెరుగుతున్నాయని, బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయని పప్పుల ధరలు కొండెక్కాయి. కూరగాయలు, నూనెల ధరలు ఆకాశమంటుతున్నాయని కేంద్ర ప్రభుత్వము ధరలను తక్షణమే తగ్గించాలని సీపీఎం హన్మకొండ సౌత్ మండల నాయకులు కంచర్ల కుమరస్వామి డిమాండ్ చేశారు. గురువారం గ్రేటర్ 31 వ డివిజన్ న్యూ శాయంపేట సెంటర్ లో ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో ఉన్న ధరలను పరిశీలిస్తే నేడు 50శాతం నుండి 200శాతం వరకు సరుకుల ధరలు పెరిగాయని, కూరగాయలు నూనెలు 37శాతం పెరిగాయని పప్పులు 45 శాతం పెరిగాయని బియ్యం ధర కేజీ 60 రూపాయలు చేరిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ, పీజీలు చదివిన యువత ఉపాధి ఉద్యోగాలు కరువై నిరుద్యోగులుగా రోడ్లపై తిరుగుతున్నారని అన్నారు. 2014లో ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని, మోడీ హామీ ఇచ్చారని కానీ ఆచరణలో ఉన్న ఉద్యోగాలు అలాగే ఊడిపోయాయని ఆయన ఆరోపించారు. పేదలు, సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిత్యవసర సరుకుల ధరలు తగ్గించి మార్కెటింగ్ వ్యవస్థను ప్రతిష్టపరిచలని చెప్పారు. బ్లాక్ మార్కెటును అరికటీ పేదలపై వేసిన పన్నుల భారాన్ని పూర్తిగా తగ్గించాలని కార్పొరేట్ సంస్థల పై ఆదాయపన్ను 50 శాతానికి పెంచాలని ఉపాధి హామీ పనులకు కేటాయింపులను మూడు రేట్లు పెంచాలని విద్య వైద్య సౌకర్యాలు ఉచితంగా కల్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూడపాక రాజేందర్, నేతగాని భారతి, రమేష్, పగిడే రాణి, సంపత్, స్రవంతి, ప్రవళిక, సురేష్, పవన్, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించాలి

కాజీపేట : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలందరూ ఖండించాలని సిపిఎం కాజీపేట మండల నాయకుల తొట్టె మల్లేశం, ఓరుగంటి సాంబయ్య అన్నారు. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి కుదింపును నిరసిస్తూ కాజీపేట పోస్ట్ ఆఫీస్ ఎదుట మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్ అధ్యక్షతన గురువారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం మండల నాయకులు తొట్టె మల్లేశం, ఓరుగంటి సాంబయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నిత్యవసర సరుకులు బియ్యం, పప్పు, కూరగాయలు, నూనెల ధరలు 50 శాతం పెరిగాయి, గ్యాస్ ధర 800 రూపాయలు పెరిగిందన్నారు. ప్రజలపై పన్నులు వేసి మరింత ఇబ్బందుల్లోకి ప్రభుత్వం ప్రజలను నెడుతుందనీ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వం ప్రజలను యువతను మోసం చేస్తూ పాలన సాగిస్తుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం పెరుగుతుంది, గ్రామాల్లో ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించడంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ప్రభుత్వం కోటి 50 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయే విధంగా చట్టాలను సవరించింది, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటుపరం చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. మోడీ ప్రభుత్వం పేదలపై భారాన్ని పెంచుతూ పరోక్షంగా జీఎస్టీ, నిత్యవసర సరుకులపై సెస్ విధించడంతో పేదలపై మరింత భారం పడింది, కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు కల్పించి రుణాలను మాఫీ చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కట్టబెట్టి వారిని మరింత ధనవంతులుగా మార్చిందనీ, ఫలితంగా 40 శాతం సంపద కేవలం 20 మంది చేతుల్లో కేంద్రీకతమై దేశం అప్పుల్లో పూరికి పోయిందన్నారు. దళిత గిరిజన మైనార్టీ వర్గాలే లక్ష్యంగా ఉపప్రణాళిక నిధుల్ని, సబ్సిడీలకు 50 శాతం నిధులు తగ్గించారు. అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి వారి హక్కులను దూరం చేసి మరింత పేదవారుగా మార్చిరు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు ఇచ్చిన హామీలు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, నిజాంబాద్ లో పసుపు బోర్డు, ములుగులో గిరిజన యూనివర్సిటీ, రాష్ట్రంలో మూడు ఎయిర్పోర్టులు, చేనేతపై జీఎస్టీ తొలగింపు వంటి వాగ్దానాలు ఒక్కటి కూడా అమలు చేయలేదు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు అటవీ హక్కు చట్టం ప్రకారం 11.5 లక్షల ఎకరాలకు పట్టాలిస్తామని కేవలం నాలుగు లక్షల ఎకరాలకు మాత్రమే ఇచ్చారు, దళిత గిరిజనులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్, దళిత బంధు, అర్హులందరికీ అందడం లేదనీ, కనీస వేతన చట్టాన్ని సవరణ, కాంట్రాక్టు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం, కౌలు రైతులకు హక్కు పత్రాలు, రుణాలు అందించడం లేదనీ, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను పూర్తిగా భర్తీ చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధాలు అవలంబిస్తూ మళ్లీ ఎన్నికల్లో గెలవడానికి అమలు కాని వాగ్దానాలతో ప్రజల వద్దకు రావడానికి చూస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి ప్రజలందరూ ఏకం కావాలని రాబోవు కాలంలో ప్రజలు, రైతులను,మేధావులను సమీకరించి కార్మిక వర్గ నాయకత్వంలో సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తుందని పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయరాజు, గడ్డం అశోక్, పస్తం లక్ష్మణ్, ఆలీ, జస్వంత్, గణేష్, శిరీష, కల్పన, భాగ్యలక్ష్మి, ఉమా, భారతి, పావని, రేణుక తదితరులు పాల్గొన్నారు.

భారత దేశాన్ని ఐక్యం చేసిన భారత్ జోడోయాత్ర

పరకాల కాంగ్రెస్ ఇంచార్జీ ఇనగాల వెంకట్రాంరెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ డెస్క్

భారత్ జోడో యాత్ర మొదలై ఏడాదైన సందర్భంగా ఈరోజు హైదరాబాద్ సోమాజిగూడ రాజీవ్ గాంధీ సర్కిల్ నుండి నెక్లెస్ రోడ్ ఇందిరా గాంధీ సర్కిల్ వరకు నిర్వహించిన సెలెబ్రేషన్‌లో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.



శాయంపేట : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర భారతదేశ ప్రజల మనసులో చెరగని ముద్ర వేసిందని, దేశాన్ని మరింత ఐక్యం చేసిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర గురువారం ఏడాది పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఏఐసిసి, పిసిసి ఆదేశాల మేరకు శాయంపేట కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం పార్టీ కార్యాలయం నుండి గాంధీ చౌక్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేసిన భారత్ జూడో యాత్ర దేశంలోనే ఏ రాజకీయ నాయకులు చేయని సుదీర్ఘమైన సాహసోపేతమైన పాదయాత్ర అని, సుమారుగా 145 రోజులపాటు 4,801 కిలోమీటర్ల జోడో యాత్ర చేసి లక్షలాదిమందిమంది ప్రజల మనసులో చెరగని ముద్ర వేశారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, ఎండి హైదర్, వైనాల కుమారస్వామి, మామిడిపల్లి సాంబయ్య, నిమ్మల రమేష్, రఫీ, లడే రాజ్ కుమార్, నాగరాజు, జంగారెడ్డి, రాజిరెడ్డి, రాజు, నరేష్ రెడ్డి, ప్రపంచ రెడ్డి, చిరంజీవి, కటయ్య, శ్రీనివాస్, చంద్రమౌళి, సుకుమార్, పత్తి శ్రీను, సదయ్య, వెంకటేశ్వర్లు, సుధాకర్, రాము, విష్ణు పాల్గొన్నారు.

అఖిలపక్ష కమిటీ సమావేశం

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేటలో ఫాతిమా సెంటర్ లోని సుబ్రహ్మణ్య ఆంజనేయ స్వామి ఆలయంలో బిజెపి నాయకులు నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో గురువారం అఖిలపక్ష కమిటీ సమావేశం నిర్వహించగ సమావేశానికి ముఖ్య అతిథిగ స్థానిక టిఆర్ఎస్ కార్పొరేటర్ ఎలకంటి రాములు హాజరై మాట్లాడుతూ 10 వ తేదీన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా అన్ని పార్టీల నాయకులు హాజరు కావాలని, 26వ తేదీన చాకలి ఐలమ్మ జయంతి రోజున ఐలమ్మ విగ్రహ స్థాపన కొరకు స్థానిక శాసనసభ్యులు వినయ్భాస్కర్ కు విషయాన్ని వివరించి ఫాతిమా నగర్ వడ్డపల్లి రోడ్డులో విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి కషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రమేష్, కమిటీ అధ్యక్షులు సమ్మయ్య, సిపిఎం నాయకులు గడ్డం అశోక్, శంకర్ సదానందం, చిలువేరు మహేష్, పాలాడు మనోహర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు కడిపికొండ సంతోష్‌రెడ్డి అన్నారు. వర్ధన్నపేటలో ఈ నెల 9వ తేదీన నిర్వహించే బూత్ సమ్మేళనం కార్యక్రమంలో హసన్‌పర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు, మండల బాధ్యులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే బూత్ సమ్మేళనానికి జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు.

ఐక్యంగా హక్కులు సాధించుకోవాలి

టీఎస్‌యూఈఈయూ సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు జి.ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ



కార్మికులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని టీఎస్‌యూ ఈఈ యూ సీఐటీయూ గౌరవ అధ్యక్షులు జి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చా రు. గురువారం పబ్లిక్‌గార్డెన్‌లో జి.ఆం జనేయులు కంపెనీ అధ్యక్షతన జరిగిన అన్‌మ్యాన్డ్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకి సీఐటీయూ యూనియన్ అండగా ఉంటుందని హక్కులు సాధించేవరకు ఎవరు భయపడాల్సిన పనిలేదని, అధికారులు ఇకనైనా వీరి సమస్యల గుర్తించి పరిష్కరించాలని లేని పక్షంలో పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని తెలియజేసినారు. రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరరావు, కంపెనీ కార్యదర్శి ఎం.ప్రసాద్ మాట్లాడుతూ అనేకసార్లు అనుమాన్ కార్మికుల సమస్యలు కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కానీ అనేక సమస్యలు పరిష్కారం కావాల్సి ఉందని వెంటనే మేనేజ్మెంట్ కలగజేసుకుని వీరికి న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు కే ఈశ్వర్ రావు మాట్లాడుతూ అనుమాన్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, జీతాలు మొదటి తారీఖున చెల్లించాలని, విధులలో మరణిస్తే 10 లక్షలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలపై 12 13 తేదీల్లో సర్కిల్ ఆఫీసు దగ్గర రిలే నిరాహార దీక్షలో ఉంటాయని, 15వ తారీకు చలో హైదరాబాదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు కాబట్టి సమస్యల సాధనలో కార్మికులంతా కలిసి రావాలని ఇక యాజమాన్యం ప్రభుత్వం సమస్యలో పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు రాబోయే రోజుల్లో ఈ సమస్యల కోసం పెద్ద ఎత్తున కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు కొనసాగిస్తుందని వారు తెలియజేశారు. అనంతరం కమిటీ ఎన్నుకున్నారు.

గౌరవ అధ్యక్షులు జీ ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షులు పూర్ణ చారి, ఉపాధ్యక్షులు వరుణ్, ఉపాధ్యక్షులు రంగనాథ స్వామి, ప్రధాన కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎండి.రఫీ, సహాయ కార్యదర్శి ప్రవీణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.రమేష్, కోశాధికారి అన్వర్, మెంబర్స్ రాజు, క్రాంతి, శ్రీనివాస్ కొమరవెల్లిలు ఎన్నికయ్యారు.

సాంకేతిక పరిజ్ఞానంతోనే సమస్యల పరిష్కారం

కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి



సాంకేతిక పరిజ్ఞానంతోనే సమస్యల పరిష్కారం సాధ్యమని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్‌లో కంప్యూటర్, కమ్యూనికేషన్ టెక్నాలజీపై స్కోపస్ ఇండెక్స్ 5వ అంతర్జాతీయ సదస్సు పోస్టర్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి ఆవిష్కరించి ఆట్లాడారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ వరంగల్ వారు కంప్యూటర్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ (ఐసీ3టి-2023)పై 5వ స్కోపస్ ఇండెక్సింగ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను అక్టోబర్ 6, 7వ తేదీలలో నిర్వహిస్తోంతన్నీరు. స్మార్ట్ కంప్యూటింగ్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ రూపకల్పనలో అధునాతన, బహుళ విభాగాల పరిశోధనలకు ఏకీకత వేదికను అందించడమే ఈ ఐసీ లక్ష్యమన్నారు. సమాజం, పర్యావరణం మరియు పరిశ్రమలలోని వైవిధ్యభరితమైన సమస్యలకు వాస్తవిక పరిష్కారాన్ని అందించడానికి వర్తించే సిస్టమ్ పరిజ్ఞానం, మేధస్సు, స్థిరత్వంలోని వివిధ ఆవిష్కరణ నమూనాలపై థీమ్ దష్టి సారిస్తుందన్నారు. ఈసీఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యం.రాజు ప్రకారం, నమోదు చేయబడిన మరియు ఆమోదించబడిన అందరూ ఈ కాన్ఫరెన్స్ పేపర్లు ప్రముఖ స్ప్రింగర్ లెక్చర్ నోట్స్‌లో "కంప్యూటర్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్ కాంపెండెక్స్‌లో ప్రచురించబడతాయన్నారు. ఇది ప్రముఖ అంతర్జాతీయ స్కోపస్ ఇండెక్స్ చే ప్రచురణ చేయబడుతుందన్నారు. వివిధ ప్రసిద్ధ సాంకేతిక సంస్థల అధ్యాపకులు, పరిశోధనా పండితులు, పీజీ విద్యార్థులు తమ తాజా రచనలను ఈ సదస్సులో సమర్పించాల్సిందిగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పేపర్ సమర్పణకు గడువు సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఉందన్నారు. ఏవైనా ప్రశ్నలు ఉంటే మా అధికారిక వెబ్‌సైట్‌లో చూడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కాన్ఫరెన్స్ చైర్ ఈసీఈ విభాగం ప్రొఫెసర్, డాక్టర్ బి.రమాదేవి, కన్వీనర్లు డాక్టర్ కె.రాముడు, డాక్టర్ కె.సౌజన్య, ఈసీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ జి.రఘోత్మరెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభాకరాచారి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు..

కాంగ్రెస్ టికెట్ నాయినికి ఇవ్వద్దు

నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం టికెట్ కాంగ్రెస్ పార్టీ నాయిని రాజేందర్ రెడ్డి కి ఇవ్వొద్దని ఒకవేళ ఇస్తే అతనికి డిపాజిట్ రాకపోగా బిఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యే పదవి బంగారు పళ్లెంలో ఇచ్చే విధంగా తయారవుతుందని కాంగ్రెస్ నాయకుడు అనిల్ కుమార్ ఆరోపించారు. గురువారం ఆయన వరంగల్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడారు. నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని నాశనం చేస్తున్నాడని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన హసన్పర్తి జడ్పిటిసి ని ఎర్రబెల్లి దయాకర్ రావుకు అమ్ముకున్నాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా బడుగు బలహీన వర్గాలకు చెందవలసిన ఐదువేల ఇండ్లను అక్రమాలు చేసి అమ్ముకోవడమే కాకుండా కాకుండా హౌసింగ్ డిపార్ట్మెంట్ చెందిన ఉద్యోగాలు కోల్పోయే విధంగా ప్రవర్తించి వారి కుటుంబాలను రోడ్డున పడేసారని అన్నారు. 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కొండపల్లి దయాసాగర్ కు టికెట్ ఇస్తే అతనిని ఓడించడానికి టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే దగ్గర డబ్బులు తీసుకుని ప్రతి డివిజన్లో ఉన్న అధ్యక్షులకు టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయించాలని డబ్బులు పంపింది నిజం కదా అని ప్రశ్నించారు. 2012లో కూడా జరిగిన ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి కోవర్టుగా మారి టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రయత్నం చేస్తేనే అప్పటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిందని అన్నారు. అలాగే మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణకు పార్టీ గుర్తించి టికెట్ ఇస్తే ఆ ఎన్నికల్లో కూడా బిజెపి పార్టీకి అమ్ముడుపోయి కాంగ్రెస్ పార్టీని ఓడిం చాదని అన్నారు. 2018లో పొత్తులో బలంగా తెలుగుదేశం పార్టీ చెందిన రేవూరి ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే రేవూరి నుండి నాలుగు కోట్లు తీసుకోవడమే కాకుండా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ దగ్గర కూడా డబ్బులు తీసుకుని రేవూరి ప్రకాష్ ను ఓడించడం జరిగింది అన్నారు. ఇలా అనేకసార్లు కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీని నాశనం చేస్తున్నాడని యూనివర్సిటీ విద్యార్థుల భూములను అమ్ముకోవడం తో పాటు కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి ద్రోహం చేస్తున్న రాజేందర్ రెడ్డి కి టికెట్ ఇవ్వద్దని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే గండ్రకు సన్మానం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామం నుండి మూలతాళ్ళ మీదుగా పరకాల వెళుటకు బీటి రోడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామ సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామల మధుసూదన్, మాజీ సర్పంచ్ గుర్రం రవీందర్, ఉప సర్పంచ్ అట్ల తిరుపతి, వార్డ్ మెంబర్లు గుర్రం సుధాకర్, భద్రయ్య, మామిడి శోభ శంకర్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు మామిడి అశోక్, పార్టీ నాయకులు మేకల వెంకన్న, కుమ్మరి రాజయ్య,మామిడి భాస్కర్ హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువతో సత్కరించారు.

నేతల చిత్రపటాలకు క్షీరాభిషేకం

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని దుర్గంపేట గ్రామంలో చేనేత కార్మికులకు పెన్షన్ 3016 రూపాయలకు పెంచినందుకు మరియు ఐదు లక్షల రూపాయల బీమాను ముఖ్యమంత్రి ప్రకటించినందు లకు కెసిఆర్ , కేటీఆర్ ,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన పద్మశాలి కులస్తులు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గండు రామకష్ణ, గ్రామ సర్పంచ్ పురాణం రాజేశ్వరి ఈశ్వర్, గడ్డం సదానందం, సుదర్శన్, కుసుమ సాంబయ్య, చంద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ మధుకర్, ఆవాల రవీందర్ తదితరులు పాల్గొనడం జరిగినది.

గొర్రెలను పంపిణీ చేసిన కార్పొరేటర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు నాలుగో డివిజన్ లోని యాదవ నగర్ లో యాదవులకు 7యూనిట్ల గొర్రెలను బుధవారం స్థానిక కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ ఊర్మిళ, సొసైటీ అధ్యక్షుడు శంకర్, లింగంపల్లి రాజయ్య, వేల్పుల సూరయ్య, సూదుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..

నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేట 63వ డివిజన్ చెందిన కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి పలువురు టిఆర్ఎస్ పార్టీలో చేరగా కాజీపేట పార్టీ కార్యాలయం నందు తెలంగాణ జాగతి ఉపాధ్యక్షులు మాజీ కార్పొరేటర్ దాస్యం విజయభాస్కర్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు కంటికి రెప్పలా కాపాడుకుంటూ కష్టసుఖాలలో పాలుపంచుకుంటామని, పార్టీ అభివద్ధి కొరకు కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పర్వీన్, డివిజన్ అధ్యక్షులు బెదరకోట రంజిత్, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, సర్వర్, సోనీ, రయీస్, మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

రవీందర్‌సింగ్‌ను కలిసిన సురేందర్‌గౌడ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

సివిల్ సప్లై తెలంగాణ రాష్ట్ర చైర్మెన్ రవీందర్‌సింగ్‌ను ఎఫ్‌సీఐ సెంట్రల్ బోర్డు మెంబర్ బూర సురేందర్‌గౌడ్ గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బూర సురేందర్‌గౌడ్‌ను సన్మానించి అభినందించారు. అనంతరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు రైసు మిల్లర్ల సమస్యలను వివరించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీకృష్ణుని జీవనవిధానం ఆదర్శ మార్గం : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

శ్రీకృష్ణుని జీవన విధానం ఆదర్శ మార్గమని, సకల జనులకు గొప్ప స్ఫూర్తి ప్రదాత శ్రీకృష్ణుడని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ్ నగర్ లోని ఏజీఆర్‌గార్డెన్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన చీఫ్‌విప్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతిని కోరుకునే వారు యాదవులు అన్నారు. నిజాయితీకి నీతికి మారుపేరు యాదవులని కొనియాడారు. శ్రీకష్ణ జన్మాష్టమిని కోలాహలంగా జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. ఈ సంద ర్భంగా కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని మార్గం అనుసరణీయమని అన్నారు.చిన్నారుల శ్రీకృష్ణ గోపిక వేషధారణలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆహుతులను అలరించాయి. కార్యక్రమం చివరిలో చిన్నారులు ఉట్టి కొట్టారు. కార్యక్రమంలో నాలుగో డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, రవి యాదవ్, సహదేవ్ యాదవ్, వంశి యాదవ్, బలరాం యాదవ్, శ్యామ్ యాదవ్, రాకేష్ యాదవ్, నాగరాజు యాదవ్, రాజు యాదవ్, బిక్షపతి యాదవ్, మహిళలు యువత పాల్గొన్నారు.

పాడిచెట్టి రెసిడెన్సీలో కష్ణాష్టమి వేడుకలు

హనుమకొండ నయీంనగర్ లోని పాడిచెట్టి రెసిడెన్సీలో గురువారం కష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. నిర్వాహకురాలు పాడిచెట్టి వరలక్ష్మీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పిల్లలకు చిన్నప్పటి నుండే పర్వదినాల ప్రాశస్త్యం,సంస్కృతి సాంప్రదాయాలను తెలుపాల్సిన అవసరం తల్లిదండ్రుల మీద ఉందని,అందుకు అనుగుణంగా మా రెసిడెన్సీలో కష్ణాష్టమి వేడుకలను నిర్వహించి పిల్లలను,తల్లిదండ్రులను చైతన్య వంతులను చేస్తున్నట్లు తెలిపారు.పిల్లలు విభిన్న రూపాల్లో కష్ణుని వేషధారణలో హాజరై చూపరులను ఆకట్టుకున్నారు. కనీసం రెండు సంవత్సరాలు నిండని మల్లు శివరామకష్ణ పవన్ అనే బుడ్డోడు శ్రీ కష్ణుని వేషధారణలో హైలైట్ గా నిలిచాడు. పిల్లలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పిల్లలతో పాటురెసిడెన్సీలోని వేణుగోపాల్, కనకలక్ష్మీ, మానస, తారాచంద్, శ్రీనివాస్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.





63వ డివిజన్లో కృష్ణాష్టమి వేడుకలు

కాజీపేట : మండలం 63వ డివిజన్ పరిధిలోని విష్ణుపురి ఎస్సీ కాలనీ 7వ బ్లాక్ నందు బిఆర్ఎస్ డివిజన్ ఎస్సీ సెల్, భారత రాష్ట్ర విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాజీపేట ఎస్సైరవికుమార్ హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బెదరకోట రంజిత్,యూత్ ప్రెసిడెంట్ శేఖర్ బాచి బొల్లె అరుణ్ కుమార్,వివేక్, రాకేష్, విక్రమ్, ప్రసాద్,పద్విరాజ్, ఎల్లేష్, ప్రేమ్, అభిరాం, ప్రణయ్, నవీన్, మోహన్, సాయి విశ్వేష్, రాము బన్నీ, జశ్వంత్ పాల్గొన్నారు.

శాయంపేటలో ....

మండల పరిధిలోని 24 గ్రామాలలో శ్రీకష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని గురువారం యువకులు ఉట్టి కోట్టే కార్యక్రమాన్ని ఉల్లాసంగా జరుపుకున్నారు. శాయంపేటలో పద్మశాలి యువసేన అధ్యక్షుడు వడ్డేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీచౌక్, బస్టాండ్ సెంటర్లో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించగా, గ్రామస్తులు ఆసక్తితో తిలకించారు. చిన్నారులు వేసుకున్న శ్రీకష్ణ వేషాధారణ అందరిని ఆకట్టుకుంది. ఈ వేడుకలలో యూత్ సభ్యులు బాసాని భాస్కర్, బాలకష్ణ, రాజు, రవి, పసునూటి తిరుపతి, పొట్టకారి వికాస్, మార్త రాజు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం : కడియం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



నియోజకవర్గంలో రైతుబంధు రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మె ల్సీ పల్లారాజేశ్వర్ రెడ్డి, స్థానికఎమ్మెల్యే డాక్టర్ తాటికొం డ రాజయ్య సహకారంతో ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తాను గెలిచి నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ఎమ్మెల్సీ, మాజీ డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నాయ కులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ 2023లో జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌కి కృత జ్ఞతలుతెలియజేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు కెసిఆర్ నాయకత్వం పట్ల విశ్వాసంతో ఉన్నారని, వచ్చేఎన్నికల్లో గులాబీజెండా, అటు రాష్ట్రంలో ఇటు నియోజకవర్గంలో ఎగురవేయడం ఖా యమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలో విజయడంకా మోగించే విషయంలో ఎమ్మెల్యే రాజయ్య, శాసనమం డలి సభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారం, ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రుల సహకారం కూడా తీసుకుంటామన్నారు. 2014, 2018 లో రెండు పర్యాయాలు ఎమ్మెల్యే రాజయ్యకి పార్టీ అవకాశం ఇచ్చిందని అందుకు రాజయ్య విజయానికి మే మంతా కృషి చేసామని గుర్తు చేశారు. తన విజయానికి కూడా సోదరుడు రాజయ్య సహకారం అం దిస్తాడని పూర్తి నమ్మకంతో ఉన్నానని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పదంలో ముందుకు నడిపిస్తానని నాకు వ్యక్తిగత ఎజెండా ఏమి లేదని ప్రజలఅభివృద్దే తన ఎజెండాఅన్నారు. రాష్ట్ర ప్రభు త్వంలోని వివిధ శాఖల ద్వారా నిధులు తీసుకువచ్చానని వివరించారు. ప్రతిపక్షాలైన బీజేపి, కాంగ్రెస్ పార్టీలు గల్లంతు కావడం ఖాయమని, ఒకటి రెండు సీట్లకు పరిమితమ వడం తప్ప మరొకటి లేదని అన్నారు. నియోజక వర్గంలో తన వంతుగా రూ. 65కోట్ల అభివృద్ధి పను లకు మంజూరీ పత్రాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరో తెచ్చిన పనులను తాను తెచ్చినట్లుగా చెప్పుకొనని కేవలం తాను ప్రతిపాదించి, కేసీఆర్ ఇచ్చిన పనులను మాత్రమే చెపుతున్నానని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షుడు చిట్ల జయశ్రీ ఉపేందర్, జెడ్పీటీసీ గుడి వంశీదర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగా రెడ్డి, పోగుల సారంగపాణి, జిల్లా నాయకులు మారుజోడు రాంబాబు, బూర్ల శంకర్, నాగరబోయిన యాదగిరి, సింగపురం జగన్, ఎంపిటిసి రజాక్ యాదవ్, జిల్లా, మండల నాయకులు, కడియం యు వసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

భరత్ జోడో యాత్ర మొదటి వార్షికోత్సవం ర్యాలీ

నవతెలంగాణ-బయ్యారం

భారత్ జూడో యాత్ర మొదటి వార్షికోత్సవం సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 3,500 కిలోమీటర్లు మేర సాగిన భారత్ జోడో యాత్ర గత ఏడాది సెప్టెంబర్ 7న తమిళ నాడులో ప్రారంభమై కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, చండీగఢ్ మీదుగా జమ్ము కాశ్మీర్ వరకు కేవలం ఐదు నెలల్లో విజయవంతంగా ముగిసిందని, ఈ యాత్రలో ప్రధాని మోడీ ప్ర భుత్వం చేపట్టిన మన్ కీ బాత్ కార్యక్రమం పై తీవ్ర విమర్శలు చేస్తూ, దేశంలో పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు పడుతున్న గోసలు ఢిల్లీలోని ప్రభుత్వ పెద్దలకు కనువిప్పు కలిగేలా మీదో అడుగు మాదో అడుగు అంటూ రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రకు కనీ వినీ ఎరుగని రీతిలో విశేష స్పందన లభించిందన్నారు. భారత్ జోడో యాత్ర ముగించుకుని సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా దానికి కొనసాగింపుగా ఏఐసీసీ కమిటీ పిలుపు మేరకు గురువారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్య లక్ష్మి, టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చింది కేసీఆర్... తెచ్చింది మంత్రి సత్యవతి రాథోడ్

వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్

నవతెలంగాణ-నెల్లికుదురు



తెలంగాణ రాష్ట్రాన్ని స మగ్ర అభివృద్ధి ఎందుకు కో ట్లాది రూపాయలు ఇచ్చేది కేసీఆర్ అభివృద్ధి పనులకు మంజూరు ఇచ్చేది గిరిజన శిశు సంక్షేమ మంత్రి సత్య వతి రాథోడ్ తెచ్చిందని నెల్లి కుదురు మండల వైస్ ఎం పీపీ జిల్లా వెంకటేష్ అన్నారు మండలంలోని బ్రాహ్మణ కొ త్తపెల్లి గ్రామంలో మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామం ప్ర జలు శ్రీహరి తండాకు మరియు రైతుల పంట పొలాలకు వెళ్లేందుకు దారి లేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే కేసీఆర్ సహకారంతో వెంటనే రెండు కోట్ల 20 లక్షల నిధులను ఐటిడిఏ నుండి మంజూరు చేయించిందని అన్నారు మాల్ బండ నుండి శ్రీహరి తండా వరకు బీటీ రోడ్డు సౌకర్యానికి మంత్రి సహకారంతో వచ్చినందుకు గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం తెలుపుతున్నట్లు చెప్పారు ఎన్ని కోట్ల రూపాయల నిధులను మా గ్రామానికి మంజూరు చేయించి నందుకు కెసిఆర్ కి మంత్రికి గ్రామ ప్రజల తరపున రుణపడి ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కోలభిక్షం గ్రామ ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు పిడుగు యాకన్న గౌడ సంఘం గ్రామ అధ్యక్షుడు పెరుమాండ్ల శంకర్ నాయకులు పెరుమాండ్ల శ్రీధర్ గౌడ్ యాకూబ్ పాష పిడుగు వీరభద్రం సమ్మయ్య వీరంకులు వెంకటయ్య జిల్లా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలో గురువారం కృష్ణాష్టమి వేడు కలను ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రీ కృష్ణు డు, గోపిక వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకు న్నారు. ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. ఈ కా ర్యక్రమంలో యువతి, యువకులు, యాదవ కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : మండల వ్యాప్తంగా గురు వారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలతో అ లంకరించారు. శ్రీకృష్ణుడి భక్తి పాటలకు చిన్నారు లు నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. గ్రామాల్లో ఉట్టి కొట్టి కృష్ణాష్టమిసంబరాలు జరుపుకున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని చాగాల్ గ్రామానికి చెందిన బూర్ల కిష్టమ్మ (60) మరణించగా, గురువారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, సర్పం చుల ఫోరం అధ్యక్షుడు, మున్నూరు కాపు సం ఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి బా ధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చేపూరి ప్రభాకర్, గ్రామ యూత్ అధ్యక్షుడు పొన్న రాజేష్ పాల్గొన్నారు.

బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

నవతెలంగాణ-లింగాలఘనపురం

రాజధాని బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం పా లైన సంఘటన గురువారం రాత్రి మండలం లో ని నెలుట్ల సమీపంలో ఆర్టీసీ కాలనీ హైదరా బాద్-వరంగల్ జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ కింద వరంగల్ 1 డిపోకు చెందిన ఆర్టీసీ రాజధా ని బస్సు ఢీకొనడంతో జనగామకు చెందిన బలు గుల రవి (30) తలకి,చాతికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ ప్రవీణ్ సం ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన ఎండీ షాబుద్దీన్ (47) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాం గ్రెస్ పార్టీ నాయకులు ముద్దసాని సురేష్, గంజి విజయ్ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుం బాన్ని పరామర్శించి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రా జేందర్ రెడ్డి సహకారంతో ఆర్థిక సహాయం అం దించారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. కార్యకర్తలు ఎవ్వరూ అధైర్యపడవద్దని భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యూ త్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరికృష్ణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు పొడిశెట్టి సైదుల ు, ఓరుగంటి సతీష్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, తోటకూర శ్రీనివాస్, యూత్ ప్రధాన కా ర్యదర్శి ఆవుల మహేష్, యూత్ ఉపాధ్యక్షుడు ప బ్బతి సంతోష్, తిరుమల రెడ్డి, బీసీ సెల్ మండ ల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, కనుకుంట్ల నరేష్, పన్నీరు వేణు, ఉపసర్పంచ్ కాండియ, చిట్యాల గ్రామ అధ్యక్షుడు పాక శ్రీనివాస్, ఆవుల మహే ష్, జాటోత్ వెంకన్న, గద్దల స్వామి పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలి : సీపీఎం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరసన ప్రదర్శన తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గత తొమ్మిది ఏండ్లుగా అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల ధరలను పెంచుతూ ప్రజలపై అధికంగా భారాలు మోపుతుందన్నారు. ఎన్నికల హామీలుగా ఇచ్చిన వాగ్దానాల్లో పూర్తిగా విఫలం చెందాయని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఎదురుచూపులు, మహిళల బ్రతుకులు ఛిద్రం, కులమత ఘర్షణలు తాండవిస్తున్నాయని అన్నారు. ఓ వైపు పేదలపై భారాలు వేస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ మరోవైపు కార్పొరేట్లకు, పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రాయితీలు ఇస్తుందని మండిపడ్డారు. సంపదనంత కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ, పేదలపై భారాలు మోపయన్నారు. రాష్ట్రంలోను, దేశంలోను పెరుగుతున్న నిరుద్యోగం, విద్యుత్ చార్జీల పెంపు, అధిక ధరలను పెంచుతూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని వాపోయారు. మోదీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ మరిచారని, కెసిఆర్ డబల్ బెడ్ రూమ్, దళితులకు మూడు ఎకరాల భూమి అందరికీ దళిత బంధు, బీసీ బందు నిరుద్యోగులకు భృతి కల్పిస్తానన్న హామీలు గాలికి వదిలేశారని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు, గట్ల మల్లారెడ్డి, దైద రాములమ్మ, చిలుముల భాస్కర్, పోలాసు పరమేష్, రైతు సంఘం మండల కార్యదర్శి లింగనబోయిన కుమార్, నాయకులు, మునిగే నరసింహులు, వంగపండ్ల సోమయ్య, పిట్టల నాగేష్, బూశెట్టి రాంబాబు, మర్రి సతీష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి : రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికులా పని చేయాలని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ తెలంగాణ చాప్టరు అధ్యక్షుడు గంగసాని రాజేశ్వర్ రెడ్డి కార్యకర్తలు కు పిలుపు ఇచ్చారు. గురువారం రాత్రి మండల కేంద్రంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా టిపిసిసి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ తెలంగాణ చాప్టరు అధ్యక్షుడు గంగసాని రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచేం దుకు గ్రామ స్థాయి నుండి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ విజయమనోహర్, ఎంపి టిసి భిక్షపతి, మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్ ,రాష్ట్ర యువజన కార్యదర్శి దీలిప్ రెడ్డి, జిల్లా నా యకులు పోరెడ్డి మల్లారెడ్డి, బిట్ల బాబు, ఉప్పలయ్య, రమేష్, ఆంజనేయులు, రవి కుమార్ స్వామి, నాగభూషణం, నర్సింహులు, నాగరాజు, రాజశేఖర్, సాయిమల్లయ్య, మల్లయ్య, సంపత్, సత్యనారా యణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర అన్నారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర చేపట్టి సంవత్సరకాలం పూర్తయిన క్రమంలో టిపిసిసి పిలుపుమేరకు ఇందిర ఆదేశానుసారం గురువారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అధ్యక్షతన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, మాజీ జెడ్పిటిసి గుర్రం యాదగిరి, కిసాన్ సెల్ అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, యూత్ అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, మండలముఖ్య నాయకులు గట్టు కోటేశ్వర్, నక్క పాపయ్య, పద్మ మం డల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగయ్య, గ్రామ శాఖ, అనుబంధ సంఘ, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి : ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇన్చార్జి గంజి విజయ్ పాల్ రెడ్డి అన్నారు. గురువా రం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే నిరుపేదలకు న్యాయం జరు గుతుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఆరోపిం చారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరికృష్ణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు పొడిశెట్టి సైదులు, ఓరుగంటి సతీష్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, యూత్ ఉపాధ్యక్షుడు పబ్బతి సంతోష్, తిరుమల రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, కనుకుంట్ల నరేష్, పన్నీరు వేణు, ఉపసర్పంచ్ కాండియ, చిట్యాల గ్రామ పార్టీ అధ్యక్షుడు పాక శ్రీనివాస్, నాయకులు ఆవుల మహేష్, జాటోత్ వెంకన్న, గద్దల స్వామి పాల్గొన్నారు.

ఎరుకల మహిళల హక్కులకై పోరాటం చేయాలి : శైలజ

నవతెలంగాణ-తొర్రూరు

ఎరుకల మహిళల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకై పోరాటాలే శరణ్యమని ఎరుకల సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ అన్నారు. ఈనెల 9న తొర్రూరు లో నడిగడ్డ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించే ఎరుకల మహిళా రణభేరి పోస్టర్లను గురువారం డివిజన్ కేంద్రంలో సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ తరతరాలుగా దోపిడీ, అణిచివేతకు ఎరుకల మహిళలు గురవుతున్నారని, స్వా తంత్రం వచ్చి 77 ఏళ్లయినా ఎరుకల మహిళల బతుకులు నేటికీ మారలేదన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎరుకల మహిళల్లో నిరక్షరాస్యత శాతం ఎక్కువ గా ఉందన్నారు. వారిని విద్య వైపు ప్రోత్సహించడంలో ప్రభుత్వాల కృషి నామ మాత్రమేనన్నారు. పందుల పెంపకం తో జీవన ఉపాధి పొందే ఎరుకల మహిళలు ప్రభుత్వాల చర్యలతో వృత్తిని కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆదివాసి, ఎరుకల సామాజిక వర్గ జనాభా ఉందని, జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించడం లేదని తెలిపారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబా టుతనాన్ని అనుభవిస్తున్న ఎరుకల మహిళలకు ప్రత్యేక పథకాలు అమలుచేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా ఉపాధ్యక్షు లు రాయపురం శ్రీనివాస్, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు మాదగాని నరేష్, తొర్రూరు అధ్యక్షుడు తిరుపతి ఏసు, దంతాలపల్లి అధ్యక్షుడు మా నుపాటి సారంగం, పెద్ద వంగర ప్రధాన కార్యదర్శి మాదగాని వెంకన్న, ప్రతినిధులు శ్రీను, నడిగడ్డ ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ములుగులో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయం

బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు

ములుగు నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి తెలిపారు.భారతీయజనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బిజెపి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్ అధ్యక్షతన గురువారం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో,ములుగు నియోజకవర్గంలో దొంగలు దొంగలు ఊరు పంచుకున్న చందాన అధికార బిఆరెస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నారని, గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి ఎన్నికల సమీపిస్తున్న వేళ స్థానిక ప్రజాప్రతినిధులు చీకటి ఒప్పందాలను కుదుర్చుకొని నిధుల మంజూరు పేరుతో డ్రామాలు ఆడుతున్నారని వారన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ప్రతి గ్రామ గ్రామాలకి రోడ్డు సౌకర్యాలు కల్పించాలని కానీ కేవలం రాజకీయ లబ్ది కోసమే చిల్లర రాజకీయాలు చేయడం తగదని వారు హెచ్చరించారు.స్థానిక ఎమ్మెల్యే అయినటువంటి సీతక్క గెలిచిన కాలం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయకుండా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తుందని, అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, రాబోయే ఎన్నికల్లో వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని, ములుగు నియోజకవర్గ గడ్డపై బిజెపి జెండా ఎగరడం ఖాయమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు నియోకవర్గ కరీంనగర్ సిరికొండ బలరాం, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల విజయకుమార్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి వాసుదేవ రెడ్డి, కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్, జిల్లా ప్రచార కార్యదర్శులు దొంతి రెడ్డి రవి రెడ్డి, తక్కళ్లపల్లి సుమన్ రావు,జిల్లా కార్యదర్శి పోదెం రవీందర్,యువమోర్చా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాడి రామరాజు, మోర్చా జిల్లా అధ్యక్షులు జీనుకల కృష్ణకర్రావ్, కొత్త సురేందర్,రాయకంటి పరమేశ్వర్,మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్, మల్లెల రాంబాబు, కావేరి సంతోష్,సీనియర్ నాయకులు బాణాల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజీ మార్గమే... రాజ మార్గం : ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

రాజీ మార్గమే రాజ మార్గమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 9వ వరకు జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు, భూ తగాదా, చిట్‌ఫండ్, రోడ్డు ప్రమాద, వివాహ, కుటుంబ తగాదాలతో పాటు ట్రాఫిక్ కేసులకు సంబంధించి డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ కేసులు, రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని, తెలిపారు. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, లోక్ అదాలత్‌లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరుగకుండా కేసులు పరిష్కారం చేసుకోవాలని సూచించారు. క్షణికావేశంలో భార్యాభర్తల మధ్య అన్నదమ్ముల మధ్య జరిగిన వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని, అలాగే ఒకే గ్రామంలో నివాసం ఉండే వారు కేసులతో గొడవలు పెంచుకోవద్దని రాజీమార్గం ద్వారా సఖ్యతగా ఉండాలని, జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వినూత్న నిరసన



నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని విద్యా శాఖ సమగ్ర శిక్షాలో ఒప్పంద ఉద్యోగులరిలే ధర్నా నిరసనలో భాగంగా నాలుగో రోజు గురువారం వినూత్న రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు శ్రీకృష్ణుని గా భావించి దైవంగా కొలిచారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తమ న్యాయమైన కోరికలు తీర్చాలని, సమగ్ర శిక్షా ఉద్యోగులందర్నీ వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజద్ పాషా మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు వెంటనే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులకు వెంటనే 10 లక్షల జీవిత భీమా, 5 లక్షల ఆరోగ్య భీమా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆల్ పెన్షన్స్ యూనియన్ కోశాధికారి జరుపుల బాలునాయక్ మాట్లాడుతూ తగు అర్హతలతో వ్రాత పరీక్షల ద్వారా నియామకమై గత 15 సంవత్సరాల నుండి విద్యాశాఖలో కీలక పాత్ర వహిస్తూ, వెట్టి చాకిరి చేస్తూ, అరకొర జీవితం గడుపుతున్న సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. నిరసన కార్యక్రమం లో గోవిందరావుపేట మండల విద్యాధికారి గొంది దివాకర్ పాల్గొని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల జిల్లా ఉద్యోగుల సం ఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధి కారి కుమార్ పాడియా, సభ్యులు అజ్మీరా భరత్ అరుణ్ నాయక్, చిరంజీవి, లలిత, అనిత, శైలజ, ఏపీఓ, సిస్టం అనలిస్ట్, టెక్నికల్ పర్సన్, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సీఆర్పీలు, కేజీబీవీ ఉద్యోగులు, పిటిఐలు, మెసెంజర్లు, తది తరులు 95 మంది పాల్గొన్నారు.

హేమాచలంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

నవతెలంగాణ-మంగపేట

రెండవ యాదగిరిగా ప్రసిద్ధి కెక్కిన మండలంలోని మల్లూరు శ్రీ లక్ష్మి నరసింహ హేమాచలంలో గురువారం నాటి శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు కడు వైభవంగా జరిగాయి. ఆలయ కార్య నిర్వాహణాధికారి సత్యనారాయణ, ఆలయ చైర్మన్‌ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఆలయ ప్రాంగణంలోని వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు చేసి ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలను తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో పూజారులు రాఘవాచారి, రాజశేఖరశర్మ, ఈశ్వరచంద్ పాల్గొన్నారు.

అధిక ధరలను నియంత్రించాలి

సిపిఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి



కేంద్ర ప్రభుత్వం పెంచిన అధిక ధరలను నియంత్రించాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో నీ శ్రామిక భవనం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఉపాధి కల్పన చేపట్టాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశాడని గుర్తు చేశారు. ధరలు విపరీతంగా పెంచాడు. పెట్రోలు,డీజిల్ గ్యాస్,కిరోసిన్, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచడం జరిగిందని ఆరోపించారు. పేదలకు ఉపయోగపడే రైలు చార్జీలు పెంచాడని, పెద్దలు వాడే విమానం చార్జీలు పెంచలేదని అన్నారు. మోడీ కేవలం కార్పొరేట్ శక్తులకు మాత్రమే ఊడిగం చేస్తున్నాడని మండిపడ్డారు. అంబానీ, ఆదానీ,ముఖేష్ లాంటి పెద్దలకు మాత్రమే ఊడిగం చేస్తున్నాడు కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాడు కార్మిక వర్గానికి నష్టం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు రైతు వ్యతిరేక కార్పొరేటు చట్టాలు తెచ్చి రైతులకు నష్టపరిచాడని ఆరోపించారు . సంస్కరణ పేరుతో ప్రజల మీద కరెంటు బారాల ఎయ్యాలని ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. మోడీ పాలనలో పేదల మీద భారాలు పెద్దలకు రాయితీలు తప్ప మరేమీ లేదన్నారు. దళితులు గిరిజనులు, మైనార్టీలనే టార్గెట్గా చేసి వారి హక్కులను కాల రాస్తున్నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నెరవేర్చ లేదని మండిపడ్డారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హోదా,బయ్యారంలో ఉక్కు, ములుగులో గిరిజన యూనివర్సిటీ,నిజాంబాద్‌లో పసుపు బోర్డు ఏ ఒక్కటే కూడా అమలు చేయలేదన్నారు. మోడీ అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో రవికుమార్, వెలిశెట్టి రాజయ్య సురేషు సుజాత స్వర్ణ,రాకి, అనూష, సారయ్య,రాజశేఖర్,పున్నం రమేష్, క్రాంతి, సుజాత, పోచమ్మ, జితేందర్ రెడ్డి, భారతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. దుంపలగూడెం గ్రామంలో స్తంభం ఎక్కే కార్యక్రమాన్ని యువత ఉత్సాహంగా నిర్వహించారు. సాయంత్రం వేళ గోవిందరావుపేట చల్వాయి పసర గ్రామాల్లో ఉట్టి కొట్టే పండుగను జరుపుకున్నారు. తల్లులు తమ పిల్లలను శ్రీకృష్ణుడు, గోపికమ్మల వేషధారణలో ముస్తాబు చేసి మురిసిపోయారు. శ్రీకృష్ణుడు ఇంటికి వస్తున్నట్టుగా పాదముద్రకలను వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలకు కృష్ణుడు వేషధారణతో పాటలు పాడుతూ ఆటలు ఆడారు. సెలవు దినం కావడంతో ఉద్యోగులు కూడా ఈ పండుగను సందడిగా జరుపుకున్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

ఎన్.రవీందర్, డీఎస్పీ ములుగు

నవతెలంగాణ-గోవిందరావుపేట

శాంతి భద్రతలకు వివాదం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ములుగు డీఎస్పీ ఎన్ రవీందర్ హెచ్చరించారు. గురువారం మండలంలోని పసర పోలీస్ స్టేషన్ ను డీఎస్పీ రవీందర్ సందర్శించారు. ఈ సందర్భంగా పసర పరిధిలో లొంగి పోయిన మాజీ మావోయిస్టులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డి.ఎస్.పి రవీందర్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో మావోయిస్టులతో సంబంధాలు పెట్టుకోరాదని, మావోయిస్టులకు సంబందించిన ఏమైనా సమాచారం ఉంటే తమకు అందివ్వాలని, అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వకూడదని, శాంతి భద్రతలను కాపాడటంలో తమ వంతు సహకారం అందివ్వాలని తెలియచేసారు. ఈ క్రమంలో వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం నుండి పథకాలను అందించటంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పటం జరిగింది. సమా వేశం ముగిసిన అనంతరం పసర పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తూ నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి ఆర్ ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులను గురించి అడిగి తెలుసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో పసర సిఐ శంకర్,ఎస్ఐ షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్ రావు

ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు డిమాండ్ చేశారు.గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసి మాట్లాడారు. బిసి, దళిత,ఎస్టీ బంధు, గృహలక్ష్మీ తదితర పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాడిచెర్లలో 13-12.-2022న ప్రిలిమరి నోటిఫికేషన్ వేసిన సుమారుగా 2.652 ఇండ్లు, భూమి 329.23 ఎకరాలకు నోటిఫికేషన్ వేసి తొమ్మిది నెలలు గడుస్తున్నా నేటికి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వేయాల్సి ఉండగా వేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.ఇప్పటికైనా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వేయాలని జెన్కో, రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్హర్ రావు, తహశీల్దార్ శ్రీనివాస్,భూ నిర్వాసి తుల కమిటీ సంఘము అధ్యక్షుడు దండు రమేష్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బడితేల రాజయ్య, ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ,సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య,వొన్న తిరుపతి రావు, సర్పంచ్‌లు రాజు మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు ఐత రాజిరెడ్డి, గడ్డం క్రాంతి, నాయకులు కేశరపు చెంద్రయ్య,-రాజు నాయక్, బండి స్వామి,సతీష్, లింగయ్య,సాత్విక్ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీకష్ణ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకొని వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్ ఇనుగుర్తిలో చిన్నారులందరు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిన్నాలకట్టయ్య మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను శ్రీకృష్ణుడు అన్ని మతాలకు స్ఫూర్తిదాయకమైన సందేశం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ శిరీష, సైనజ్, రమ్య పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని సమర్థ విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలలో గురువారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికమ్మ వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నారు. కృష్ణుడు అవతారంలో చిన్నారులు అధిక సంఖ్యలో వేషధారణలో ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ కృష్ణుని జన్మస్థలం ఆయన చేసిన లీలి పనులను విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన రవిచంద్ర

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక బక్కరూప్ల తండా లోలూనావత్ హన్మంతు- సరోజ కుమార్తె, వర్షిని-శ్రీనివాస్‌ల వివాహం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ బీఆర్ఎస్ యువనేత డియస్ రవిచంద్ర హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మున్సిపాలిటీ నాయకులు ఎల్ వెంకన్న, హనుమ, రవి, వెంకన్న, బద్రు ఉన్నారు.

బీఎస్పీతోనే మానుకోట అభివృద్ధి : గూగుల్ శంకర్

నవతెలంగాణ-ఇనుగుర్తి

పోరాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నారని బిఎస్పి పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని మహబూబాబాద్ నియోజకవర్గ బహుజన సామాజిక పార్టీ రాష్ట్ర నాయకులు గుగులోత్ శంకర్ స్పష్టం చేశారు. గురువారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని చిన్ననాగారం గ్రామంలో తాము విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బడుగు బలహీన వర్గాలకు నీరు నిధులు నియామకాలు తెచ్చుకోవడం జరిగింది.కానీఇలాంటి కుటుంబ పాలన కో సం తెచ్చుకోలేదు. తెలంగాణ అభివృద్ధి బహుజన సామాజిక పార్టీ తోనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా చేసే నాయకుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తోటే సాధ్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కిమావత్ రవి, గుగులోతు జగన్, ప్రవీణ్, గుగులోతు రాహుల్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని విద్యుత్తు సంఘం రాష్ట్ర నాయకులు వడ్లకొండ పరుశరాములు అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత పాలకుల హయాంలో నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు.పరిశ్రమలు లేక నిరుద్యోగ యువతకు ఉపాధి కరువైందని పేర్కొన్నారు.పేరుకు డివిజన్ కేంద్ర పరిధిలో ఫైర్ స్టేషన్, డిగ్రీ కళాశాల లేదని వాపోయారు. ప్రమాద వశాత్తూ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఫైర్ స్టేషన్ అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అందుబాటులో లేకపోవడంతో నిరుపేద విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లలేక చదువును మధ్యలోనే నిలిపేస్తున్నారని ఆవేదన చెందారు.నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే తలంపుతోతాను స్వతంత్ర్య ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో బదావత్ రాంధన్, భిక్షపతి, లకావత్ రవీందర్, మహేందర్, ధర్మపోత్ అశోక్, మహేష్, గుగులోతు అలీం, ప్రవీణ్,నరేష్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయ కమిటి పునరుద్ధరణ

నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీని యథావిధిగా కొనసాగిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఎండోమెంట్ అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బానోత్ అమర్ చంద్ గురువారం ఉత్తర్వుల కాపీని విలేకరులకు అందజేశారు.ఈ సందర్భంగా గతంలో ఉన్న ఆలయ కమిటీని కొనసాగిస్తూ ఎండోమెంట్ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడాన్ని హర్షిస్తూ ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా ను కలిసి స్వీట్లు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే ను కలిసిన వారిలో కమిటీ సభ్యులు యం.రమేష్, పానుగంటి రాధాకృష్ణ ఉన్నారు.

ఎంజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మురళి



నవతెలంగాణ-వర్ధన్నపేట

మాదిగ జర్నలిస్ట్ ఫోరం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన పసునూరి మురళిని నియమిస్తున్నట్లు ఎంజేఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా జర్నలిస్ట్ అధ్యక్షులు జోగుల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పసునూరి మురళి మాట్లాడుతూ రాష్ట్రంలోని దళిత జర్నలిస్ట్ లకి ఆధారణ కోరువైనదని ఈ రోజున ఎన్నో సంఘాలు వెలుగులోకి వచ్చాయి కానీ ప్రస్తుతం నాయకులు జర్నలిస్ట్ లని చిన్న పెద్ద అనే తారతమ్య బేధాలు చూపిస్తూ కొందరు దళిత జర్నలిస్ట్ లను కించపరిచేలా వ్యవహారిస్తున్నారని మాలో మాకే తారతమ్య బేధాలు చూపడం సరైనది కాదని ప్రతి ఒక్క జర్నలిస్ట్ సమాజానికి అవసరమని వారు ఏ ఒక్క జీతబత్యం లేకుండా కేవలం వారు నవ సమాజ నిర్మాణానికై సమాజంలో జరుగుతున్న వార్తా విశేషాలను సందేశాలను ప్రజలకు చెర్చడమే తమ కర్తవ్యంగా కషి చేస్తున్నారని వారి కషి నిగుర్తించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందని తెలిపారు.

బీజేపీ బూత్ కమిటీలపై సమీక్ష



నవతెలంగాణ-పర్వతగిరి

మండల అధ్యక్షులు జటోత్ శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో గోపనపెల్లి, చౌటపల్లి, కొంకపాక, అన్నారంషరీఫ్ గ్రామ బూత్ కమిటీలను గురువారం బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ సమీక్షించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ సభ్యులను ప్రత్యేక్షంగా కలిసి ఈ నెల 9న నిర్వహించే వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే మహా బూత్ సమ్మేళన కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు, పర్వతగిరి మండల ఇంచార్జ్ మల్లాడి తిరుపతి రెడ్డి,రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు వినోద్,బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్రం విఫలం



నవతెలంగాణ-మట్టెవాడ

దేశంలో రోజురోజుకు నిత్యవసర సరుకులు ధరలు హద్దు అదుపు లేకుండా పోతున్నా , వాటిని అరికట్టడంలో, దేశంలో 60 శాతం గా ఉన్న యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కరువై నిరుద్యోగులు తిరుగుతున్న ఉద్యోగాలు కల్పించకపోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతున్నదని సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారబాబు విమర్శించారు. గురువారం పాపయ్యపేట కుంటి భద్రయ్య గుడి కూడలి వద్ద సిపిఎం పార్టీ రామన్నపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల ధరల పై నిరసన కార్యక్రమం నిర్వహించరూ సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఎం కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరై నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని బియ్యం ఉప్పు పప్పు చింతపండు అదే విధంగా వంటగ్యాస్ లాంటి అన్ని రకాల ధరలను తక్షణమే తగ్గించాలని, చదువుకున్న యువతకు ఎలాంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ఇంటి వద్దనే ఏమి చేయాలో దిక్కుతో యువత అనేక సమస్యలు పడుతున్నారని వీరందరికీ సంవత్సరానికి 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని 9 ఏళ్ళు గడిచిపోయిన ఎలాంటి ఉద్యోగాలు రాకపోగా కనీసం చేతినిండా పనులు లేక డిగ్రీలు పీజీలు చేసిన యువత ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఈరోజు యువత కొట్టుమిట్టాడుతున్నారని విమర్శించారు ఒకపక్క యువతకు ఉపాధి కల్పి అవకాశాలు కల్పించకపోవడం కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కట్టబెడుతూ పనుల భారాన్ని మాత్రం పేదల వైపు పెద్ద ఎత్తున పెంచాలని పరోక్ష పన్నులు జీఎస్టీ నిత్యవసర సరుకులు పోయిస్తూ దీని ద్వారా కోట్ల ఆదాయాన్ని రాబడుతూ కార్పొరేట్లకు కట్టబెడుతున్న పరిస్థితి దాపురిస్తున్నదని ఉపాధి కల్పించే అటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను తక్కువ ధరలకే కార్పొరేట్లకు అమ్మేసి లక్షల కోట్లు ఖజానాలో వేసుకుంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇబ్బందిగా అప్పులు చేస్తూ ప్రజలను అప్పుల్లోకి దించుతోందని గత 67 ఏళ్లలో దేశంలో అప్పు 55 లక్షల కోట్లు ఉండగా గడిచిన తొమ్మిది ఏళ్లలోనే మోడీ ప్రభుత్వం 100 లక్షల కోట్లు మించి అప్పు చేసిందని జీడిపి లో సగం శాతానికి మించి ఎక్కువ చేయకూడదని నిబంధన ఉంది నేడు మొత్తం 57 శాతానికి చేరింది ఈ అప్పువల్ల ప్రతి భారీ భారతీయుడు తలపై ఒక లక్ష పదివేల రూపాయలు అప్పు కత్తిలా వేటాడుతున్నదని అన్నారు. ఈ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పెద్ద ఎత్తున పోరాడి ఈ కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని తక్షణమే ఈ నిత్యవసర ధరలు తగ్గించి ప్రజలకి ఇచ్చిన మాట ప్రకారంగా హామీలు అమలు చేయాలని చెప్పేసి సిపిఎం గా డిమాండ్ చేస్తున్నామని నిరంతరం ప్రజల పక్షాన నిలిచి మరింత ఉధతమైన ఉద్యమాలు చేస్తూ ఈ కేంద్ర ప్రభుత్వం యొక్క మెడల్ వరుస్తామని చెప్పేసి అప్పటివరకు ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరూరి కుమార్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, కొల్లోజు రమేష్, భారత వీరస్వామి, రంగరాజు, విజయ, బాష్పాక సంగీత, దామర శ్రీనివాస్, పులిమాటి శివ, విజయకుమార్, మల్యాల శ్రీనివాస్, మాదాసు హేమలత, రేష్మ, సుమలత, రాజేశ్వరి, ఇందిరా, రాజమ్మ, హరీష్, రమేష్, శ్రీనివాస్, ఆరెపల్లి బాబు, దుప్పటి బాబు, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ శివనగర్‌లోని ఏకశిలడిజి స్కూల్ లో శ్రీకష్ణాష్టమి పండుగ సందర్భంగా వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు చిన్నారులు గొల్లభామలు, చిన్ని కృష్ణుని వేషధారణలు, వారి ఆటపాటలు, ఉట్టికొట్టుట, కోలాటాలతో అలరించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి విద్యార్థులకు, తల్లి దండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డైరెక్టర్ చేతి కొండల్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పండుగలు విద్యార్థులతో సంస్కతినీ, సంప్రదాయాలను తెల్పుతూ, అందరం ఆనందంగా కలిసిమెలిసి ఉండాలనే భావనను పెంపొందిస్తాయని, వీటి వల్ల భక్తిభావన . ఒకరి పట్ల ఒకరు స్నేహ భావంతో మెలుగుతారని తెలిపారు. పిల్లలను ఈ విధంగా తీర్చి దిద్దిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లవకుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కివి పాఠశాలలో ...

శ్రీకష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని కరీమాబాద్ కివి పబ్లిక్ స్కూల్ నందు శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకష్ణ, గోపిక వేషధారణలో పాఠశాలలో సందడి చేసి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని వేడుకగా జరుపుకున్నారు. కార్యక్రమన్నీ ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి, మాట్లాడుతూ మన భారతదేశ సంస్కతి సాంప్రదాయాలను భావిభారత పౌరులైన విద్యార్థులకు తెలియజేయడం అనేది గొప్ప విషయమని పండుగలు ఇతిహాసాల వల్ల విద్యార్థులకు క్రమశిక్షణ అలవరుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అన్నదెవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజనీ, విద్యార్థులు పాల్గొన్నారు.

గతం మరచి మాట్లాడవద్దు



నవతెలంగాణ-పర్వతగిరి

గతం మరచి మాట్లాడుతున్నారు... జర జాగ్రత్త అవసరం అని మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కిసాన్ సెల్ అధ్యక్షులు గొడుగు బిక్షపతి హెచ్చరించారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేటలో 40 సంవత్సరాలు రాజకీయ ఉన్న నాయకులు వరద రాజేశ్వర్వర్‌రావు ఆయన శిష్య బృందంతో మాట్లాడించిన మాటలు నీకు తగునా? నీ రాజకీయ భవిష్యత్తు కోసం కీర్తిశేషులు వర్ధినేని దేవేందర్ రావు ఎంతో శ్రమ పడ్డారని, కానీ మీరు నేడుగతం మర్చిపోయి నీ శిష్య బృందంతో వారిపై వారి కుటుంబం పై చిల్లర మాట్లాడించడం తగదన్నారు. ఈ సమావేశంలో సోమవారం ఎంపీటీసీ సరోజన లచ్చు, వడ్లకొండ ఎంపిటిసి రేవతి, గ్రామ పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, యాకోబు నాయక్, శ్రీనివాస్, రామారావు, ఎండి పాషా, నాగర్జున, మంగనాయక్, పంతులు నాయక్, రవీందర్, వీరన్న, తిరుపతి, దేవరాజ్, సంతోష్ కుమార్, గడ్డం జనార్ధన్, ఓరుగంటి శ్రీనివాస్, కత్తుల ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే అందరికీ సమన్యాయం

పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ పార్టీ పాలనతోనే పేద, బడుగు బలహీన వర్గాలకు సమన్యాయం దక్కుతుందని టి పి సి సి కార్యదర్శి మీసాల ప్రకాష్ అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం నగరంలోని వెంకట్రామ జంక్షన్ లో మీసాల ప్రకాష్ స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర ద్వారా పేద హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు వెలుగులోకి వచ్చాయని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలను ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందెల లాజర్, జంగం ప్రభాకర్, ఆకోజు జగన్నాథ చారి, పొన్నాల సంపత్ చారి, ఒంటెల కిరణ్, మేకల సురేష్, పప్పు, శ్రవణ్, నాగరాజ్, చంద్రమౌళి, గూడ శారద, దేవసాని కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గిరిజనులు



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలో గిరిజన తండాల సమగ్ర అభివద్ధి ధ్యేయంగా మండలంలోని ప్రతి గ్రామానికి నూతన రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని గురువారం కలిసి కతజ్ఞతలు తెలిపిన గిరిజనులు, ఇతర మండల నాయకులు. మండలంలో ట్రైబల్ వెల్ఫేర్ శాఖ నుండి బీటీ రోడ్లు మంజూరు చేసి కోట్ల రూపాయలతో బీటీ రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మామిండ్లవీరయ్యపల్లి, నాగరాజు పల్లి, బజ్జుతండా, రామారావుతండా, మేడపల్లి, గొల్లపల్లి గ్రామాలకు చెందిన గిరిజనలు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి అభినందించి, కతజ్ఞతలు తెలియజేశారు. బీటీ రోడ్ల నిర్మాణం ద్వారా గ్రామాల నుండి మండల కేంద్రానికి, పట్టణానికి వెళ్లడానికి సులభంగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపీపీ బానోతు సారంగపాణి, క్లస్టర్ బాధ్యులు శ్రీనివాస్ గుప్తా, మోహన్ రెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె నోటీసు

నవతెలంగాణ-పర్వతగిరి

అంగన్వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఈనెల11 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు స్థానిక తహసిల్దార్ వెంకటస్వామి కి అంగన్వాడీ టీచర్లు ముందస్తుగా సమ్మె నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు బొంపెల్లి రుక్మిణి, ఉపాధ్యక్షురాలు భవాని లక్ష్మీదేవి, కోశాధికారి లక్ష్మి కమిటీ మెంబర్ అనిత, అంగన్వాడీ టీచర్లు కవిత, లలితా ,శారద ,విజయ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పంచలింగ శివాలయం పునరుద్ధరణ పనులు



నవతెలంగాణ-ఆత్మకూర్

భారత దేశంలోనే అరుదైన అతి పురాతనమైన పంచలింగాల శివాలయం పునరుద్ధరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.గురువారం ఆత్మకూరు మండలంలోని కాకతీయుల కాలంలో నిర్మించిన పంచలింగాల శివాలయం శిథిలా వ్యవస్థకు చేరుకోవడంతో భక్తుల సహకారంతో పునరుద్ధరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి తెలిపారు. వెయ్యి సంవత్సరాల పూర్వము కాకతీయులు ఓరుగల్లును పాలించే సమయంలో ఈ దేవాలయంలో నిత్య పూజలను నిర్వహించిన అనంతరమే రాజ పాలన చేసే వారన్నారు. అలాంటి దేవాలయం కాలక్రమేన జీర్ణో దారణకు చేరుకోవడంతో భక్తులు పునర్ నిర్మాణం చేయాలని సంకల్పం తీసుకొని సరస్వతీ పీఠాధిపతి శ్రీ పవన్ కుమార్ శర్మ ఆశీస్సులతో వరుసగా మూడు సంవత్సరాల మాస శివరాత్రి రోజు శివపార్వతుల కళ్యాణము నిర్వహించడంతోపాటు రుద్రాభిషేకం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి చేశారు. ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించిన అనంతరం పునర్నిర్మాణము కు శివపార్వతుల అనుగ్రహం లభించిందని శ్రీ వేద పండితులు శ్రీ పవన్ కుమార్ శర్మ తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో పునరుద్ధరణ చేయాలని ఆలయ కమిటీ తీర్మానం చేసి పనులు మొదలుపెట్టిన వెంటనే ఎందరో భక్తులు భక్తిశ్రద్ధలతోటి భారీ సంఖ్యలో విరాళాలు ఇవ్వడంతో దాదాపు రెండు కోట్ల పైచిలుకతో పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని ఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి తెలిపారు. కష్ణాష్టమి పురస్కరించుకొని శివాలయానికి ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను చైర్మన్ ప్రారంభం చేశారు. దాతలు ముందుకు వస్తే కార్తీక మాసంలో పూజలు, ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భయ్యా రామరాజు,ఆలయ కమిటీ డైరెక్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

ఎర్రబెల్లి స్వర్ణ దంపతులను విమర్శించే స్థాయి లేదు



నవతెలంగాణ-పర్వతగిరి

ఎర్రబెల్లి స్వర్ణ దంపతులను విమర్శించే స్థాయి ప్యాకేజీకి అమ్ముడు పోయే నాయకులకు లేదని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు అబ్బపురి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి మాలోతూ కాంతమ్మలు అన్నారు.మండలం లోని దౌలత్ నగర్ గ్రామంలో పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్వతగిరి మండలంలో అనిల్ రావు అనే వ్యక్తి వల్ల పర్వతగిరి మండల కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. పార్టీకి జిల్లా నాయకత్వానికి వ్యతిరేకంగా మాట్లాడితే ఊరుకునే వారు ఎవరూ లేరని అన్నారు. మీ వ్యక్తిగత స్వలాభం కోసం కొత్త నాయకులు వస్తే పాతవారిని విడిచిపెట్టి అమ్ముడుపోయే నాయకులు గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేస్తున్న ఎర్రబెల్లి స్వర్ణ దంపతులను విమర్శించే స్థాయి మీలాంటి అమ్ముడుపోయే నాయకులకు లేదని అన్నారు. గత ఎన్నికలలో మీరు చేసిన మోసాలు మండల ప్రజలందరికీ తెలుసని అనిల్ రావు అనే వ్యక్తి వల్ల మండలంలో పార్టీకి నష్టం జరుగుతుందని అలాంటి వ్యక్తిపై జిల్లా నాయకత్వం రాష్ట్ర నాయకత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.పార్టీ అభివద్ధి చెందాలంటే ఇలాంటి అమ్ముడుపోయే నాయకులను పక్కనపెట్టి పార్టీ కోసం పనిచేసే నాయకులను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దౌలత్ నగర్ గ్రామం ఎంపీటీసీ మాలోత్ కాంతమ్మ లాలు నాయక్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆడెపు కుమారస్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు కత్తుల వెంకన్న,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్,సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రభోయిన సాంబరాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తుల శ్రీనివాస్ యాదవ్,మాలోతు శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నీరటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం : బక్క జడ్సన్



నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ పార్టీ తోనే అభివద్ధి సాధ్యం అని పీసీసీ సభ్యులు బక్క జడ్సన్ అన్నారు.మండలం లోని దౌలత్ నగర్ లో గురువారం భారత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ పుల్లూరి దిలీప్, వరంగల్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎర్రబోయిన సాంబరాజు, వర్ధన్నపేట యూత్ జనరల్ సెక్రటరీ కత్తుల శ్రీనివాస్, పర్వతగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు (మాజీ)ఆడెపు కుమారస్వామి, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నీరటి ప్రశాంత్, గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కత్తుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్రపురి వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు బందెల విజయ్, బర్ల స్వామి, గాధరి అశోక్, పిట్టల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.